# వ్యవసాయ గణన 2015 -16

# సూచనలు

**అర్థగణాంక శాఖ**

**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము**

**ఖైరతాబాద్, హైదరాబాద్**

# విషయ సూచిక


| వరుస సంఖ్య | వివరములు | పుట సంఖ్య |
|---|---|---|
| 1. | ఉపోద్ఘాతము | 1 |
| 2. | ఉద్దేశ్యము | 2 |
| 3. | మెథాడాలజీ | 2 |
| 4. | గణన పరిధి | 4 |
| 5. | శాంపిల్ పరిధి మరియు శాంపిల్ గ్రామాల గుర్తింపు | 5 |
| 6. | వ్యవసాయ గణన నిర్వహించు ప్రాథమిక సిబ్బంది | 5 |
| 7. | శిక్షణ | 6 |
| 8. | పర్యవేక్షణ | 6 |
| 9. | ఫారములు | 6 |
| 10. | గుడువు పట్టిక | 7 |
| 11. | ప్రకటన | 7 |
| 12. | టేబుల్ – 1 | 7 |
| 13. | నిర్వచనములు | 8 |
| 14. | గ్రామ నివాస సాగుదారుల జాబితా –ఎల్1 - (వివరములు) | 9 |
| 15. | గ్రామములో సాగు చేయు నివాసేతర సాగుదారుల జాబితా-ఎల్2 | 13 |
| 16. | గ్రామ గోష్వారా – ఎల్3 – (వివరములు) | 14 |
| 17. | కమతపు షెడ్యూలు – హెచ్ - (వివరములు) | 17 |
| 18. | వంతు కమతముల ఏకీకరణ పద్ధతి | 22 |
| 19. | పట్టణ నివాస సాగుదారులు | 22 |
| 20. | వ్రాయవలసిన ప్రతుల సంఖ్య | 23 |
| 21. | డేటా ఎంట్రి కేంద్రమునకు హెచ్ షెడ్యూలు పంపుట | 23 |
| 22. | నిర్వచనములు – అనుబంధము I | 24 |
| 23. | ప్రాథమిక సిబ్బందికి సూచనలు – అనుబంధము II | 29 |
| 24. | ఫారములు చెక్ పాయింట్లు – అబంధము VII | 31 |
| 25. | పంటలు మరియు వాటి కోడ్ ల పట్టిక – అనుబంధము IX | 33 |
| 26. | గుంటల నుండి సెంట్లలోనికి మార్చు పట్టిక | 38 |
| 27. | ఫారము ఎల్1 – అనుబంధము III | 39 |
| 28. | సంగ్రహ పట్టిక (యల్ 1 ఆధారముగా) | 40 |
| 29. | ఫారము ఎల్2- అనుబంధము IV | 41 |
| 30. | ఫారము ఎల్ 3 - అనుబంధము V | 42 |
| 31. | ఫారము హెచ్ - అనుబంధము VI | 44 |
| 32. | టేబుల్ 1 - అనుబంధము VIII | 51 |
| 33. | జిల్లా వారీగా కోడ్ ల పట్టిక - X | 53 |
| 34. | టేబుల్ – ఎస్. ఎస్. అనుబంధము XI | 55 |

# వ్యవసాయ గణన 2015-16

## <u>సూచనలు</u>

**ఉపోద్ఘాతముః (Introduction)**

1.1 వ్యవసాయ గణన అనేది వ్యవసాయ గణాంకముల సేకరణలో ఒక విశిష్టమైన అంశము. దేశములో వ్యవసాయ విభాగమునకు సంబంధించిన పెద్ద మొత్తములో సమాచారము సేకరించులో ముఖ్యమైన గణాంక సాధనము. సూక్ష్మ స్థాయిలో వ్యవసాయ అభివృద్ధికి వ్యవసాయ సాగు కమతము అనేది ఒక కొలమానము. ఈ కారణము చేతనే ఒక సాగు కమతములోని సమాచార సేకరణ బట్టి వ్యవసాయ స్వరూప స్వభావములు వర్ణించవచ్చు.రాష్ట్రములో అన్ని సాగు కమతముల ద్వారా ముఖ్యమైన వ్యవసాయ ప్రణాళిక అంశములపై వ్యవసాయ గణన ద్వారా ముఖ్యమైన సమాచారము సేకరించవచ్చును. వివిధ పరిపాలన విభాగముల ద్వారా సమాచారమును సేకరించుట జరుగుతుంది.

1.2 ఈ నియమితకాలిక గణనలు, వ్యవసాయ కముతముల స్వరూప స్వభావముల గురించి (అనగా పరిమాణ తరగతుల వారి కమతముల సంఖ్య, వాటి విస్తీర్ణము, భూవినియోగము, వనరులవారి నీటిపారుదల, పైరుల విస్తీర్ణము) ప్రతి 5 సంవత్సరములకు ఒకసారి తగిన సమాచారమును అందజేయుటలో ప్రాముఖ్యత వహించుటయేగాక సాగు కమతముల పరిమాణములలో వచ్చిన మార్పులను తెలియజేయుచున్నవి. వ్యవసాయాభివృద్ధి ప్రణాళికా కార్యక్రమములలో తాజా సమాచారాన్ని ఉపయోగించుకొనుటకు వీలుకలుగు చున్నది. ప్రత్యేకముగా సన్నకారు, చిన్నకారురైతుల అభివృద్ధి కార్యక్రమములను చేపట్టుటకు ఈ సమాచారము ఎంతో తోడ్పడుచున్నది. ఈ గణనలో కమతముల ముఖ్యస్వరూప స్వభావములను గురించియేగాక, ఎరువులు, క్రిమి సంహారక మందుల వాడకము గురించి, పశుసంపద, వ్యవసాయ పరికరములు మొదలగు వాటి గురించి కూడా వివరములు సేకరించబడుచున్నవి.

1.3 అబివృద్ధి ప్రణాళికలు, సామాజిక ఆర్థిక ప్రణాళిక తయారికి, జాతీయ ప్రాధాన్యత అంశముల తయారికి వివిధ కమతముల పరిమాణ తరగతులు మరియు సామాజిక వర్గాలు, షెడ్యూలు కులాల/తెగల వారిగా ఈ సమాచారాన్ని క్రోడీకరించబడును. ఈగణన సమీకృత, సమగ్ర జాతీయ వ్యవసాయ గణన అభివృద్ధికి ప్రాధాన్యత యిస్తూ జాతీయ గణన అభివృద్ధికి సంబంధించిన వివిధ అంశాలకు సంధానము కలిగియున్నది. ఈమొత్తము వ్యవసాయ గణన దేశములో మూడు దశలలో అమలు జరుగును. మొదటి దశలో కమతముల వారిగా విస్తీర్ణము సామాజిక వర్గాలు మరియు సాగుదారుల లింగ భేదముల వివరములతో చేయబడును. రెండవ దశలో ఎంపిక చేయబడిన గ్రామములలో కమతముల యొక్క వ్యవసాయ స్థితులకు సంబంధించి సమూచారము సేకరించబడును. మూడవ దశలో ఎంపిక చేయబడిన గ్రామముల యందు ఎంపిక కాబడిన కమతములకు ఇన్ పుట్ సర్వేకు సంబంధించిన (ఎరువులు, క్రిమి

సంహారక మందులు వాడకము గురించి, పశుసంపద, వ్యవసాయ పరికరములు మొదలగు వాటి గురించి) సమాచారము సేకరించబడును.

1.4 భారత ప్రభుత్వ వ్యవసాయ మంత్రిత్వ శాఖచే 2015-16 సంవత్సర ప్రమాణ కాలముగా చేపట్టబడిన ప్రస్తుత వ్యవసాయ గణన పదొవది. మొట్టమొదటి గణన, 1790 ప్రపంచ వ్యవసాయ గణనలో భాగముగా 1970-71 సంవత్సరము ప్రమాణ కాలముగా వివిధ రాష్ట్రములలో భారత ప్రభుత్వము వారిచే నిర్వహించబడినది. తదుపరి 1976-77, 1980-81, 1990-91, 1995-93, 2000-01, 2005-06 మరియు 2010-11 సంవత్సరములు ప్రమాణ కాలములుగా వ్యవసాయ గణన చేయబడినవి. కాని నాల్గవ వ్యవసాయ గణన మాత్రము మన రాష్ట్రములో 1986-87 సంవత్సరము ప్రమాణకాలముగా చేయబడినది. తరువాత వ్యవసాయ గణన దేశ వ్యాప్తంగా 2015-16 (జూలై 1, 2015 నుండి జూన్ 30, 2016 వరకు) ప్రమాణ కాలముగా నిర్ణయించబడినది. జూలై 1, 2015 నుండి క్షేత్ర స్థాయి సర్వే ప్రారంభమవుతుంది. ఇది మన దేశములో 10 వ వ్యవసాయ గణన అవుతుంది.

2. ఉద్దేశ్యము

2.1 వ్యవసాయ గణన ముఖ్య ఉద్దేశ్యములు

అ) సాగు కమతములపై గణాంక సమాచారము సేకరించుట వలన వ్యవసాయ కమతముల స్వభావ, స్వరూపముల గురించి వివరించబడును. అనగా భూమి వినియోగము, నీటి పారుదల, నీటి పారుదల వనరులు, వివిధ పంటల క్రింద నీటి పారుదల మరియు నీటి పారుదల కాని విస్తీర్ణము, పశుసంపద, వ్యవసాయ పనిముట్లు, ఎరువుల వాడకము, విత్తనములు, వ్యవసాయ పరపతి మొదలగునవి వివరించబడును.

ఆ) కొత్తగా వ్యవసాయ అభివృద్ధి కొరకు పథకాలు తయారు చేయుటకు మరియు వాటి అభివృద్ధి సమీక్ష కొరకు ఈ సమాచారమును గణన బెంచ్ మార్క్ గా ఉపయోగపడుతుంది.

ఇ) భవిష్యతులో వ్యవసాయ సర్వేలు అమలు చేయుటలో సాగు కమతములు ప్రాథమిక కొలమానము మరియు

ఈ) ప్రస్తుత వ్యవసాయ గణాంకముల అభివృద్ధకి ఇది సమీకృత పథకము.

3. మెథడాలజీ (Methodology)

3.1 2015-16 వ్యవసాయగణనలో, ఈ క్రింద పేర్కొనబడిన కమతముల మొక్క ముఖ్య స్వాభావిక వివరములను 2015-16 సంవత్సరపు గ్రామ (రెవిన్యూ) రికార్డుల నుండి పరిగణన (రీటాబులేషన్) పద్ధతిన సేకరించవలసియున్నది.

1) కమతముల సంఖ్య వాటి భౌగోళిక విస్తీర్ణము (10 పరిమాణ తరగతులలో)

2) కమతపు భౌగోళిక విస్తీర్ణపు ఉనికి.

3) భూస్వామ్యము మరియు కౌలుదారీ

4) భూవినియోగము

5) వనరులవారీ నీటి పారుదల విస్తీర్ణము

6)	పైరుల విధానము

**కమతముల సంఖ్య వాటి విస్తీర్ణముః**

3.2	పైన చెప్పబడిన ఆరు ముఖ్య స్వాభావిక వివరములలో మొదటిది అనగా కమతముల సంఖ్య వాటి విస్తీర్ణము అన్ని గ్రామముల నుండి వివరములు సేకరించవలసియున్నది. 2015-16 గ్రామ రెవిన్యూ రికార్డుల నుండి పరిగణన పద్ధతిన సమాచారమును పురుషులకు మరియు స్త్రీలకు విడివిడిగా సేకరించవలసియున్నది. సేకరించిన సమాచారముతో ప్రతి గ్రామమునకు కమతపు పరిమాణ తరగతి వారీ, సాంఘిక వర్గము (సోషల్ గ్రూపు) వారీ, పురుషులకు మరియ స్త్రీలకు వేరు వేరుగా కమతముల పట్టికను తయారు చేయవలసియున్నది. ఈ సమాచారమును సేకరించుటకు రాష్ట్రములోని అన్ని గ్రామములను, అన్ని సాగుకమతములను వాటిలో నున్న అన్ని సర్వే/సబ్ డివిజను నెంబర్లను పరిగణనలోనికి తీసుకొనవలెను. **ఈ గణనలో సమాచారమును సేకరించవలిసిన ప్రాథమిక యూనిట్ సాగు కమతమేగాని స్వంత సాగుకమతము మాత్రము కాదు. వాస్తవసాగుదారుని బేసిక్ యూనిట్ గా తీసుకొని సమాచారము సేకరించవలసియున్నది. యాజమాని అయినప్పటికి, కానప్పటికి ఒక వ్యక్తి యాజమాన్యములోనున్న భూమిలో కొంత భాగమైనను సాగులోనున్న, ఆ మొత్తము విస్తీర్ణము సాగు కమతములో చేర్చాలి.**

**కమతముల ఇతర స్వాభావిక వివరములుః**

3.3	ఈ దిగువ పేర్కొనిన మిగిలిన ఐదు ముఖ్య వివరములు 20 శాతం గ్రామముల నుండి (అనగా టి.ఆర్.ఎ.యస్. 2015-16 గ్రామములు) సేకరించవలసియుంటుంది.

1. కమతపు భౌగోళిక విస్తీర్ణము ఉనికి వివరములు
2. భూస్వామ్యము మరియు కౌలుదారీ
3. భూవినియోగము
4. వనరుల వారీ నీటి పారుదల విస్తీర్ణముః
5. పైరుల విధానము

ముఖ్య ప్రణాళికాధికారులు 2015-16 టి.ఆర్.ఎ.యస్. గ్రామముల జాబితాను మండల రెవిన్యూ అధికారులకు పంపి, 2015-16 సంవత్సరమునకు సంబంధించిన గ్రామ రెవిన్యూ రికార్డులలో (అడంగల్) కమతముల ముఖ్య స్వాభావిక వివరములన్నియు పూర్తిగా వ్రాయుటకు తగు చర్యలు తీసుకొనవలెను. ఈ వ్యవసాయ గణన నిమిత్తము గ్రామరెవెన్యూ అధికారి 2015-16 వ్యవసాయ సంవత్సరపు అన్ని గ్రామములకు చెందిన అడంగల్ లలో ప్రతి సర్వే/సబ్ డివిజను నెంబర్లలోని భౌగోళిక విస్తీర్ణము ఎంతెంత ఎవరెవరి ఆధీన అనుభవములలో నున్నదో, ఎవరెవరు కౌలుకు సాగు చేయుచున్నారో,రికార్డుల ఆధారముగా (10 ( ) ఆర్.ఒ.ఆర్. ఫైసల్ పట్టీ, అనుభవ రిజిష్టర్లు) గాని, విచారణ ద్వారా గాని తెలుసుకొని నమోదు చేయవలెను. టి.ఆర్.ఎ.ఎస్. గ్రామములకు మాత్రము ప్రతి సాగుదారునకు చెందిన ప్రతి సర్వే/సబ్ డివిజను నెంబరులోని విస్తీర్ణము, ఇతర వివరములతో పాటు, ఖరీఫ్ మరియు రబీ సీజనులతో వేసిన పైరుల విస్తీర్ణము అడంగల్ లలోని సంబంధిత గడులలో నమోదు చేయాలి.

**3.4 పాక్షిక కమతములు (Part Holdings):**

సాగుదారుని యొక్క నివాస గ్రామములలోని పాక్షిక కమతముల వివరములన్నియు ఒక చోటుకు తీసుకొనిరావలెను. ఈ కార్యక్రమము అంతయు సంబంధిత గ్రామమునకు టేబుల్-1 తయారు చేయుటకు ముందుగానే జరుగవలెను. పట్టణ ప్రాంతములకు సంబందించిన నివాస వ్యవసాయదారులకు కూడా టేబుల్-1 తయారు చేయాలి (ఒకవేళ మండలములో పట్టణ మరియు గ్రామీణ ప్రాంతములు కలిగియున్నచో పట్టణ మరియు గ్రామీణ ప్రాంతముల టేటుల్-1 కలిసిన తరువాత సమీకృత టేటుల్-1 తయూరు చేయాలి)

3.5 ఈ 20 శాతం గ్రామములకు వంతు కమతములు ఎకీకృతము చేసిన తరువాత తయారు చేసిన నివాస సాగుదారుల జాబితా (ఎల్.1) లో పూర్తి కమతములు, అదే గ్రామంలో నివసిస్తూ సాగు చేయువారి పేర్లు, వారి ఆధీనంలో నున్న సర్వే/సబ్ డివిజన్ నెంబర్ల విస్తీర్ణపు వివరములుండును. అందులో కొన్ని నెంబర్లు వంతు కమతముల క్రింద ఇతర గ్రామాలలో నుండవచ్చును. మిగిలిన నెంబర్లు నివాస గ్రామములో నుండును. ఈ మొత్తము సర్వే/సబ్ డివిజను నెంబర్లకు భూస్వామ్యము, కౌలుదారీ, భూవినియోగము, వనరుల వారీ విస్తీర్ణము, పైరుల వారీ విస్తీర్ణపు వివరములు కమతపు షెడ్యూలు (షెడ్యుల్-హెచ్) లో ప్రతి కమతమునకు పొందుపంచవలసి యున్నది. నివాస సాగుదారుకు, ఆ మండలములోని ఇతర గ్రామములలో భూమి ఉన్నయెడల, పై వివరములు ఆయా గ్రామముల గ్రామ రెవిన్యూ అదికారుల నుండి తెప్పించి నివాస గ్రామపు వివరములతో కలుపవలెను. ఆ ఇతర గ్రామములు టి.ఆర్.ఎ.ఎస్. పథకము క్రింద ఎంపిక అయినా కాకపోయినా కూడ గులాబి రంగు ఫారము హెచ్ లో వివరవలు తెప్పించి క్రోడీకరించాలి. ఈ ఏకీకరణ పద్ధతి 18,19 అంశముల క్రింద ఇవ్వబడినది.

3.6 ఒక కమతము క్రిందకు వచ్చు సర్వే నెంబర్ల వివరాలు, భూవినియోగము, నీటిపారుదల, పైరుల వారి వివరములు మరియు కౌలుదారి వివరములు మొదలగునవి సర్వే నెంబరు వారి వివరములు ఒక పేపరుపై వ్రాసుకొని, ఆ కమతమునకై సంబంధించిన అన్ని సర్వే నెంబరుల మొత్తము విస్తీర్ణమును హెచ్-షెద్యులు లో నమోదు చేయాలి. దీనిని ఈసారిఈ విధముగా మార్చబడినది. 20 శాతం గ్రామములలో నుంచి సేకరించబడిన సమాచారము ఆధారముగా సరైన అంచనా విధానము ప్రకారము లాండ్ రికార్డు రాష్ట్రములలో మండలము/జిల్లా/రాష్ట్ర స్థాయిలో పట్టికలు తయారు చేయబడును.

**4. గణన పరిధిః**

4.1 వ్యవసాయ సంవత్సరం 2015-16 (జూలై 2015 నుండి జూన్ 2016 వరకు) ఆధారముగా ఈ సంవత్సరము 7 ముఖ్యమైన అంశముల మీద వ్యవసాయ గణన సేకరణ జరుగును.

**మొదటి దశః** అనగా జాబితా తయారీ దశ వివిధ వర్గాలకు కమతము మొక్క వివరములు (వ్యక్తి, సమిష్టి మరియ సంస్థాగత) మరియు లింగ బేధము, కమతపు తరగతి పరిమాణము బట్టి, కమతముల సంఖ్య

మరియు సాగు విస్తీర్ణముల జాబితా తయారు చేయబడుతుంది. గ్రామములో అందుబాటులో ఉన్న వ్యవసాయ మౌళిక సదుపాయములకు సంబంధించిన సమాచారమును అనుబంధము- V లోని షెడ్యూలు ఎల్-3 లో సేకరించబడును.

**రెండవ దశ:** 20% టి.ఆర్.ఎ.ఎస్. గ్రామముల నుండి ఈ క్రింది అంశములపై సమాచారము సేకరించబడును.

1) కమతము భౌళిక విస్తీర్ణము ఉనికి వివరములు
2) భూస్వామ్యము మరియు కౌలుదారి
3) భూవినియోగము
4) వనరుల వారి నీటి పారుదల విస్తీర్ణము
5) పైరుల విధానము

4.2 మొత్తము సమాచారము సాగు కమతముల ఆధారముగా నాలుగు వర్గాలుగా అనగా షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగలు, ఇతరులు మరియు సంస్థాగత మరియు వీటి మొత్తము సమాచారమును క్రోడీకరించవలెను. టేబుల్ – 1 పురుషులు మరియు స్త్రీలకు విడివిడిగా తయారు చేయవలెను. రెండవ దశకు సంబంధించిన పట్టికల తయారీ సూచనలను విడిగా యివ్వబడును.

**5. శాంపిల్ పరిధి మరియు శ్యాంపిల్ గ్రామాల గుర్తింపు:**

5.1 టేబుల్ 1 కాకుండా ఇతర పట్టికలు షెడ్యూలు-హెచ్ తయారు చేయుటకు గ్రామము యొక్క శాంపిల్ సైజు 20 శాతం ఉండాలి. టి.ఆర్.ఎ.ఎస్. స్కీము అమలులో ఉన్నరాష్ట్రములో ఈ ప్రామాణిక సం//లో షెడ్యూలు హెచ్ వ్రాయుటకు టి.ఆర్.ఎ.ఎస్.కు సెలెక్ట్ కాబడిన 20 శాతం గ్రామములను షెడ్యూలు హెచ్ వ్రాయుటకు తీసుకుంటారు.

5.2 వ్యవసాయ గణనకు సంబంధించిన రెండవ దశలో ఎన్నిక కాబడిన 20 శాతం టి.ఆర్.ఎ.ఎస్. కమతములకు షెడ్యూల్-హెచ్ ఫారము నింపవలెను. **ఇంతకు పూర్వపు గణన వలె ఒక సాగుదారునకు ఒక షెడ్యూల్-హెచ్ ఫారము కాకుండా ఒక షెడ్యూల్ లోనే సాగుదారులను వరుసగా వ్రాయవలెను. ఇది ప్రస్తుత గణనలో చేయబడిన మార్పు.**

**6. వ్యవసాయగణన నిర్వహించు ప్రాథమిక సిబ్బంది:**

6.1 ఈ వ్యవసాయ గణనకు సంబంధించిన ప్రాథమిక పనిని అనగా గ్రామ రెవిన్యూ రికార్డుల నుండి సాగు కమతముల వారీ వివరములను పరిగణన/ re-tabulation ద్వారా సేకరించు పనిని గ్రామ రెవెన్యూ అదికారులకు అప్పగించబడినది. వారి పనిని రెవిన్యూ మరియు గణాంక శాఖ అదికారులు పర్యవేక్షణ చేయుదురు. గ్రామ రెవెన్యూ అదికారి వంతు కమతములను సరిగా ఎకీకరణ చేయుటకు రెవెన్యూ ఇన్ స్పెక్టర్లు తగిన భాద్యత వహించి అన్నీ సక్రమముగా జరుగునట్లు చూడవలెను. కమతముల సంఖ్య వాటి విస్తీర్ణపు వివరములను అన్ని గ్రామములకు సేకరించవలసియున్నందును 2010-11 సంవత్సరమునకు సంబంధించిన గ్రామ రెవెన్యూ రికార్డులను సకాలములో పూర్తి చేయవలసిన అవసరమెంతైనాయున్నది.

టి.ఆర్.ఎ.ఎస్. గ్రామములకు మాత్రము, ప్రతి కమతమునకు షెడ్యూలు హెచ్ వ్రాయుటకు కొన్ని అదనపు వివరములు సేకరించవలసియున్నది.

6.2 భారత ప్రభుత్వము వారు, ఈ 2015-16 సంవత్సరమును **ల్యాండురికార్డుల సంవత్సరముగా** ప్రకటించాలని గ్రామ రెవిన్యూ రికార్డులలో మార్పులు చేర్పులూ చేసి గణన కొరకు రికార్డులు సిద్ధముగా ఉంచవలెనని అట్లా చేసినది లేనిది తెలిసికొనుటకు కొన్నిగ్రామముల రికార్డులు పరిశీలించాలని ఆదేశించినారు. దాని మీదట జిల్లా కలెక్టర్లను, ప్రధాన కమీషనరు, భూ పరిపాలన శాఖ వారి డి.ఒ. లేఖ నెం.4375/ సి.ఎల్.హెచ్/2015, తేది 04-09-2014 ద్వారా 2015-16 గ్రామ రికార్డులను గణన కొరకు సిద్ధము చేయుటకుగాను తగు చర్యలు తీసుకొనమని కోరడమైనది. ఈ గణన ద్వారా సేకరించు వివరముల వాస్తవికత గ్రామ రెవిన్యూ రికార్డులలో నమోదు చేసిన సమాచారముపై ఆధారడియున్నందున వాస్తవిక వివరములన్నియు సరిగా గ్రామ రెవిన్యూ రికార్డులలో నమోదు చేయుటకు జాగ్రత్త వహించవలసియున్నది.

7. **శిక్షణ:**

7.1 ఈ గణన కార్యక్రమము ప్రారంబించటకు ముందు ప్రాథమిక సిబ్బందికి మరియు పర్యవేక్షణ అదికారులకు తగిన శిక్షణ రెండు స్థాయిలలో యివ్వబడును. జిల్లా కేంద్రములలో రెవిన్యూ/గణాంక అదికారులకు మరియు సిబ్బందికి అర్థగణాంక శాఖ అధికారులచే శిక్షణ యివ్వబడును. అట్లా శిక్షణ తీసుకున్నగ్రామరెవిన్యూ అధికారులు, గణాంక సిబ్బంది, మాజీ తాలూకా కేంద్రములలో గాని, ప్రస్తుత తహాశీలు కేంద్రాలలో గాని, ప్రాథమిక సిబ్బందికి అనగా గ్రామరెవెన్యూ అధికారులకు మరియు రెవిన్యూ ఇన్ స్పెక్టర్లకు శిక్షణ ఇచ్చెదరు. క్షేత స్థాయి సిబ్బంది శిక్షణ తరగతులకు వచ్చుటకు ముందుగ ఫారములలో అంశాల మీద అవగాహనతో రావలెను.

8. **పర్యవేక్షణ:**

సేకరించిన వివరములు వాస్తవికతను ప్రతిబింబింప చేయుటకు ఈ గణన సకాలములో పూర్తియగుటకు పర్యవేక్షణ ఆవశ్యకత ఎంతైనా వున్నది. సూచనల మేరకు ప్రాథమిక సిబ్బందిఈ పరిగణనను చేయుచున్నారా లేదా అని తెలిసికొనుటకు వివిధ దశలలో వేరు వేరు స్థాయిలలో పర్యవేక్షణ చేయవలసియున్నది. గ్రామరెవెన్యూ అదికారులు చేయుచున్న ఈ పరిగణనను రెవెన్యూ, పంచాయితీరాజ్, గణాంక అదికారులు గ్రామ స్థాయిలో పర్యవేక్షణ చేయవలెను. గ్రామ రెవిన్యూ అదికారులు చేయుచున్న ఈ పరిగణనను రెవెన్యూ, పంచాయితీరాజ్, గణాంక అదికారులు గ్రామ స్థాయిలో పర్యవేక్షణ చేస్తారు. కావున పంచాయితీరాజ్ అధికారులు, రెవెన్యూ ఇన్ స్పెక్టర్లు, ఇతర రెవిన్యూ అదికారులు పర్యవేక్షణ చేస్తారు. రెవిన్యూ ఇన్ స్పెక్టర్లు మండలములోని అన్ని గ్రామములలో పరిగణన పనిని తనిఖీ చేయవలసియున్నది. మండల స్థాయిలో 25 శాతం గ్రామములలోను, జిల్లా స్థాయిలో 10 శాతం గ్రామములలోను రెవిన్యూ, పంచాయితీరాజ్, గణాంక అధికారులు పర్యవేక్షణ జరుపుదురు. నింపిన ఫారము డేటా ఎంట్రీ ఎజెన్సీకి పంపుటకు ముందు వ్యవసాయగణన సమాచారము ఏ విధమైన

తప్పులు లేకుండా, క్రోడీకరణ సరిగా చేస్తూ మరియు అర్థవంతముగా నింపుటకు సంబంధిత సహాయ గణాంక అధికారులు సరైన పర్యవేక్షణ చేయవలెను.

9. **ఫారములుః**

9.1 వ్యవసాయ గణన వివరములు నమోదు చేయుటకుగాను భారత ప్రభుత్వము వారు వేరు వేరు జాబితా ఫారములు (ఎల్.1, ఎల్.2 మరియు ఎల్.3) మరియు కమతపు ఫారము (హచ్. షెడ్యూలు) ఈ క్రింద చూపినట్లు నిర్ణయించినారు.

1. ఫారము ఎల్.1 - గ్రామ నివాస సాగుదారుల కమతాల జాబితా మరియు సాగు విస్తీర్ణము.
2. ఫారము ఎల్.2 – గ్రామములో సాగుచేయు నివాసేతర సాగుదారుల కమతాల జాబితా మరియు సాగు విస్త్రీర్ణము
3. ఫారము ఎల్.3 – గ్రామ గోష్వారా
4. ఫారము హెచ్ – సాగు కమతపు వివరములు

నమూనా ఫారములు అనుబంధము III, IV, V మరియు VI లందు జతపరచడమైనది.

ఈ గణనలో ఫారములు కొద్దిగా మార్పు చేయడమైనది. కావున గణన సిబ్బంది జాగ్రత్తలు పాటించగలరు.

9.2 ఒక గ్రామములోని భూమిని కొందరు ఆ గ్రామములోనే నివసించుచూ సాగు చేయుచుందురు. మరి కొందరు ఆ గ్రామములోని భూమిని సాగు చేస్తున్నా ఇతర గ్రామములలో నివసించు వారుందురు. గ్రామములోని భూమిని సాగు చేయు నివాస సాగుదారుల జాబితా, వారి అనుభవములోనున్న సర్వే/సబ్ డివిజను నెంబర్ల వారీ విస్తీర్ణము ఫారము ఎల్ 1 లోను, అటువంటి వివరములే నివాసేతర సాగుదారులకు ఫారము ఎల్ 2 లోను, ప్రతి గ్రామమునకు వ్రాయనుద్దేశింపబడినది. ఎల్ 2 లో నమోదు చేసిన వివరములు ఆయా సాగుదారుల నివాస గ్రామములకు పంపవలసియున్నది. అటుల పంపినచో అక్కడ వంతు కమతములను ఏకీకరణ చేయుట వీలగును. సాగుదారుకు మండలములోని ఎన్ని గ్రామములలో భూమికలదో ఆ వివరములు వ్రాసి వాటిని కూడినచో సాగుదారు యొక్క పూర్తి కమతపు వివరములు వచ్చును. అందుబాటులో వున్న కమతములు, వాటి విస్తీర్ణము ఎల్ 1, ఎల్ 2 లలో నమోదు చేసినారా లేదా కొన్ని వదిలి పెట్టినారా. గ్రామ విస్తీర్ణము పూర్తి లెక్కకు వచ్చినదా లేదా అని ఎల్ 3 వలన తెలియును. ఇతర వివరములు ఎల్ -3 షెడ్యూలులో 2వ పేజీ నందు ఇచ్చిన వాటికి అన్ని పూరించవలెను. ఎల్ – 3 ఫారము వలన వ్యవసాయ సదుపాయాలతో పాటు రాష్ట్ర వ్యవసాయ ప్రొఫైల్ ను తయారు చేయుటకు కూడా ఉపయోగపడును. సాగు కమతపు అదనపు వివరములు వ్రాయుటకు ఫారము హెచ్ ఉద్దేశింపబడినది. ఈ ఫారము హెచ్ 2015-16 టి.ఆర్.ఎ.ఎస్. గ్రాములకు అన్ని నివాస సాగుదారు కమతములకు వ్రాయవలసి వున్నది.

10. **గడువు పట్టిక:**

గణన పూర్తిచేయుటకు మరియు ఫలితములను రాష్ట్ర ప్రభుత్వమునకు అందజేయుటకు ఈ క్రింద చూపిన గుడవు నిర్ణయిచటమైనది.

| క్రమ సంఖ్య | అంశము | గడువు |
|---|---|---|
| 1 | ప్రాథమిక మరియు పర్యవేక్షణ అధికారులకు శిక్షణ | జులై 2015( |
| 2 | మొదటి విడత క్షేత్ర స్థాయి పని పూర్తి చేయుట | ఆగష్టు 2015 నుండి సెప్టెంబరు 2015 |
| 3. | కేంద్ర ప్రభుత్వము తాత్కాలిక టేబుల్-1 పంపుట మరియు ఎల్-3 పంపుట | డిశంబరు 15, 2016 |
| 4 | రెండవ విడత హెచ్ షెడ్యూలు క్షేత్రస్థాయి పని పూర్తి చేయుట | జూన్ 15, 2017 |
| 5 | కేంద్ర ప్రభుత్వముకు ఫైనల్ టేబుల్ -1 మరియు టేబుల్ – 8 పంపుట | జూన్ 20, 2017 |
| 6 | హెచ్ షెడ్యూల్ తనిఖీ/కోడింగ్ లేక డేటా నమోదు ఏజెన్సీకి | సెప్టెంబరు 2017 |
| 7 | హెచ్ షెడ్యూల్ డేటా నమోదు పూర్తి చేసి అర్థగణాంక శాఖకు పంపుట | మార్చి 2018 |

11. ప్రకటన

ఈ వ్యవసాయ గణన ప్రాముఖ్యత గురించి రాష్ట్ర ప్రభుత్వము గ్రామములో మాస్ మీడియా మరియు గ్రామ పంచాయితీల ద్వారా తెలియపరచడము వలన ఈ గణన నిర్వహణ సులభతరమవుతుంది. ఈ గణన ద్వారా సేకరించు సమాచారమును అనగా కౌలుదారి విధానము, కమతముల వివరములు, పంటల విస్తీర్ణము, కోర్టు తగాదాల పరిష్కారములు మరియు పన్నుల విధింపుకు ఏ విధముగాను ఉపయోగపడదు.

12. పట్టిక-1 (టేబుల్-1)

12.1 పట్టిక 1 (కమతముల సంఖ్య వారి విస్తీర్ణము) తయారు చేయుటకు ముందు వంతు కమతములను ఏకీకరణ చేయవలసియున్నది. కమతము యొక్క విస్తీర్ణము ఆ గ్రామములోనే వుండవచ్చును లేదా కొంతభాగము ఇతర గ్రామములలో కూడ వుండవచ్చును. వంతు కమతములను ఏకీకరణ చేసిన పూర్తి కమతము అగును. సాగుదారుని మొత్తము భూమి ఆ గ్రామములోనే వుండిన అది పూర్తి కమతము అగును. వంతు కమతములను ఏకీకరణ చేయుటకు సాగుదారు యొక్క నివాసము ప్రమాణముగా తీసుకొని నివాస గ్రామములోనే ఏకీకరణ చేయవలెను. కాని ఇది ఆ మండలములో నివసించు వారికే వర్తిస్తుంది. వంతు కమతముల ఏకీకరణకు మండలము సరిహద్దుగా తీసుకొని, ఆ మండలములోని గ్రామములకు చెందిన కమతములనే, ఏకీకరణ చేయవలెను. నివాస సాగుదారుని కమతపు విస్తీర్ణము

ఆ మండల సరిహద్దు దాటి వేరే మండలంలోనున్న యెడల అది అక్కడ వేరే కమతముగా నమోదు చేయబడుతుంది. ఒకవేళ సాగుదారు ఆ గ్రామములో సాగు చేయుచూ వేరే మండలము/జిల్లాలో నివసించుచున్నయెడల అట్టి సాగుదారును ఈ గణన కొరకు నివాస సాగుదారునిగా భావించి అది నమోదు చేయవలెను.

12.2 వంతు కమతములను ఏకీకరణ చేసిన తరువాత పట్టిక 1 (టేబుల్ 1) తయారు చేయుటకు ప్రాముఖ్యత నివ్వవలెను. హెచ్ ఫారములు పూర్తి చేయువరకు ఈ పట్టకి 1 తయారు చేయుట ఆపకూడదు. గ్రామరెవెన్యూ అధికారి షె.కు./షె.తె./ఇతరులు/సంస్థలు/అందరు (మొత్తము) వేరు వేరుగా 5 పట్టికలు (టేబుల్ 1) ప్రతి గ్రామమునకు తయారు చేసిరెవెన్యూ ఇన్ స్పెక్టరు/తహశీల్దారుకు పంపినచో తహశీల్దారు కార్యాలయములో సహాయ గణాంకాధికారి అన్ని గ్రామములను కలిపి మండలమునకు పట్టిక – 1 (టేబుల్ – 1) తయారు చేసి ముఖ్య ప్రణాళికాధికారికి పంపించెదరు.

13. నిర్వచనములుః

సాగు కమతముః

13.1 ఈ వ్యవసాయ గణనలో వాడబడిన అంశముల నిర్వచనములు, భావన మొదలగునవి అనుబంధము – 1 లోయివ్వబడినవి. ఈ గణనలో వివరములు సేకరించవలిసిన ప్రాథమిక (బేసిక్) యూనిట్ సాగు కమతము సాగుకమతమనగా వ్యవసాయ ఉత్పత్తి నిమిత్తం పూర్తిగా గాని, కొంత వరకు గాని ఉపయోగింపబడుతూ, హక్కు న్యాయరీత్యా, రూపం, పరిమాణము లేదా ఉనికితో నిమిత్తం లేకుండా ఒక వ్యక్తిగాని, లేక అతను ఇతరులతో కలిసిగాని ఒకే ఒక సాంకేతిక యూనిట్ గా సాగు చేస్తున్నయావత్తు భూమి అని అర్థము.

సాంకేతిక యూనిట్ అంటే ఒకే యాజమాన్యము క్రింద వుండి దాని ఉత్పత్తి సాధనాలగు కూలీలు, యంత్రాలు, పశువులు మొదలగు వాటితో సాగు చేయబడునట్టి యూనిట్ అని అర్థము. యజమాని కాకుండ వాస్తవ సాగుదారుని మాత్రమే సమాచార సేకరణ నిమిత్తముయూనిట్ గా గైకొనాలని, యజమాని అయినప్పటికి కానప్పటికి ఒక వ్యక్తి సాగు చేస్తున్న మొత్తము విస్తీర్ణమును అతని సాగు కమతముగా పరిగణించాలి అని పై నిర్వచనము సూచించుచున్నది.

13.2 సాగు కమతముగా నమోదు చేయుటకు ముందు ఆ వ్యక్తి వాస్తవముగా తన భూమిని పూర్తిగా లేక కొంత భాగమైనను 2015-16 సం//లో వ్యవసాయ ఉత్పత్తుల కొరకు చేసినాడా లేదా అని నిర్ధారణ చేయవలెను. ఒకవేళ అతను 2015-16 సం//లో తన పూర్తి భూమిని ప్రస్తుత పడవాగా వదిలి పెట్టనను, అట్టి కమతము సాగు కమతముగా నమోదు చేయవలెను. ఒకవేళ గణన సంవత్సరములో అతను కమతపు మొత్తం భూమిని వ్యవసాయేతర పనులకు ఉపయోగించిన యెడల లేక ఒకటికన్న ఎక్కువ సంవత్సరముల నుండి పడవాగా వుంచిన కమతమును సాగు కమతముగా నమోదు చేయరాదు.

13.3 అడవులు, ప్రభుత్వ బంజరు భూములు, గ్రామము యొక్క ఉమ్మడి మేత భూములు, అబాది (నివాస) ప్రాంతము మొదలైనవి సాగు కమతముల విస్తీర్ణములోనికిరావు. ఒకవేళ ప్రభుత్వ బంజరు భూములు ఏ

వ్యక్తికైనను కేటాయించబడినా, లేక ఒక వ్యక్తి ఆక్రమణలో నున్నా వాటిని అతని కమతములో చేర్చవలెను.

14. గ్రామ నివాస సాగుదారుల జాబితా –ఎల్-1

14.1 ఒక గ్రామములో నివసిస్తూ ఆ గ్రామములో కొంత భూవిని సాగు చేయుచున్న వారి వివరములు నమోదు చేయుటకు ఈ ఫారము ఎల్ 1 గా నిర్దేశింపబడినది. సాగుదారునకు గ్రామంలో వివిధ మూలలలో వేర్వేరు సర్వే/సబ్ డివిజన్ నెంబర్లు గత భూభాగములను సాగు చేయవచ్చును. అట్టి సర్వే/సబ్ డివిజన్ నెంబర్ల భూభాగములను ఒకే చోట ఆ సాగుదారు పేరు ఎదురుగా వ్రాయనిదే అతనిచే సాగు చేయబడు/అనుభవములో నుండు మొత్తము విస్తీర్ణము తెలదు. అట్టి వివరములు నమోదు చేయుటకు ఈ ఫారము ఉపయోగపడును. నివాస సాగుదారునకు, నివాస గ్రామములోనేగాక, మండలములోని ఇతర గ్రామములలో భూములున్నయెడల అట్టి భూముల విస్తీర్ణమును కూడా వ్రాసిన పూర్తి కమతము చేయుటకు వీలగును. **ఒక సాగుదారునకు తను నివసించే గ్రామమలో భూమి లేకున్నను ఇతర గ్రామములలోని భూమిని తన యాజమాన్యము క్రింద సాగు చేయుచున్నచో అట్టి సాగుదారు కమతమును తను నివిసించు గ్రామములోనే చూపించవలెను.** కాని ఇతర గ్రామములోని భూములను/వంతు కమతములను కలుపక ముందే ఆ గ్రామముయొక్క ఎల్-1, ఎల్-2 లను బట్టి కమతములలోనికి రాని తదితర భూముల వివరములను బట్టి (అనగా ప్రభుత్వ భూములు, వ్యవసాయేతరములు వగైరా) ఆ గ్రామ భౌగోళిక విస్తీర్ణమునకు సరిపోతున్నది, లేనిది చూచుకొనవలెను సరిపోక పోయినచో కవతముల విస్తీర్ణములు గ్రామరికార్డులనుండి సరిగా తీసుకొనలేదని తెలుస్తుంది. కనుక సరి చూడవలెను.

14.2 ఎల్ 1లో నివాస సాగుదారుల వివరములు నమోదు చేయునప్పుడు సాగు చేయని కమతములను కూడా పరిగణనలోనికి తీసుకొని జాబితా తయారు చేయవలెను. దరిమిలా మండలములోని ఇతర గ్రామముల నుండి వచ్చిన మంతు కమతము (ఎల్-2)లను ఏకీకరణ చేసి పూర్తి కమతములు అయినచో ఏవేని సాగు చేయని కమతములు వున్నచో, వాటిని జాబితా నుండి తొలగించవలెను.

14.3 అన్నిరకముల కమతములు (వ్యక్తి, సంస్థ, సమిష్టి) షెడ్యూలు ఎల్ -1కాలమ్ నెం-3లో నమోదు చేయవలెను మరియు ఇంతకు ముందు సర్వేల వలె వ్యక్తి, సంస్థ మరియు సమిష్టి కమతములకు ఫారములు విడివిడిగా వాడనవసరం లేదు.

14.4 సాగుదారు ఇతర మండలములో నివసిస్తూ ఈ గ్రామములో సాగు చున్నయెడల అతనిని, గణన నిర్వహణ సౌలభ్యమునకై ఈ గ్రామ నివాస సాగుదారునిగా భావించి నమోదు చేయవలెను. అట్లా పరిగణింపబడిన వారి వివరములు, గ్రామ నివాస సాగుదారుల పేర్లన్నిటిని వ్రాసిన తరువాత, వాటి క్రింద వ్రాయవలెను. (Deemed Cultivator)

14.5 ఈసందర్భములో వ్యక్తి మరియు సమిష్టి కమతములకు గల భేదమును గురించి తెలుసుకోవలసియున్నది.

1) వ్యక్తి కమతమనగా ఒక వ్యక్తి ఒంటరిగా గాని లేక పలువురు వ్యక్తులు గత జట్టుతో సాగు చేయవచ్చును. కానీ దీని ప్రాధమిక షరతుయేమనగా వారందరు ఒకే కుటుంబమునకు చెందిన వార్తై యుండవలెను.

2) ఇద్దరు లేక అంతకన్న ఎక్కువ మంది వ్యక్తులు వేరు వేరు కుటుంబములకు చెందినవార్తై యండవలెను. సమిష్టి భాగస్తులుగా కొంత భూమిని సాగు చేయుచున్న యెడల అట్టి కమతమును సమిష్టి కమతమనబడును.

3) ఒకవేళ ఇద్దరు అన్నదమ్ములు కలిసి యుంటూ ఒకే వంటశాల భోజనము చేయుచు స్వతంత్రముగా ఎవరికి వారే భూమి సాగు చేయుచున్నచో అవి రెండు వ్యక్తి కమతములుగా నమోదు చేయవలెను.

4) కొన్ని సందర్బములలోరికార్డులలో జాయింటు పట్టాగా వున్నప్పటికి అన్నదమ్ములు వేరు వేరుగా వుండి స్వతంత్రముగా ఎవరికి వారే భూమిని సాగు చేసుకొనుచుండవచ్చును. అటువంటప్పుడు అది సమిష్టి కమతముగారాదు. వాటిని వ్యక్తి కమతములుగా నమోదు చేయవలెను.

14.6 ఈ ఎల్ – 1 ఫారములోని గుర్తింపు బ్లాకులో 10 అంశములున్నవి. వాటినన్నిటిని పూర్తి చేయవలెను. జిల్లా, మండలము, గ్రామము మొదలగు వాటి పేర్లు వ్రాసి వాటికి 2011 జనాభా గణనకు నిర్ణయించిన కోడ్ నెంబరు వ్రాయాలి. ఎక్కడయితే కోడ్ వేయుటకు బాక్సు లీయబడినవో అక్కడ కోడ్ నెంబరు వేయవలెను. సమిష్టి కమతమునకు జాయింటు సాగుదార్ల పేర్లు వ్రాయవలెను. కొన్ని సంబర్బములలో ఒక సాగుదారు కొంత భూమిని స్వంతంగా సాగు చేస్తూ మరికొంత భూమిని వేరే వ్యక్తితో సమిష్టిగా సాగుచేస్తూ ఉండవచ్చును. అటువంటప్పుడు అతని పేరు రెండింటి లోనూ వచ్చును.

1వ గడి – వరుస నెంబరుః

14.7 మొదట గ్రామమలోని నివాస సాగుదారులను వ్రాయవలెను. తరువాత వేరే గ్రామములో నివసిస్తూ, ఈ గణన కొరకు గ్రామనివాస సాగుదారులుగా పరిగణింపబడిన వారి వివరములు వ్రాయవలెను. వంతు కమతముల ఏకీకరణ తరువాత వ్యక్తి, సమిష్టి మరియు సంస్థ కమతములకు కలిపి అవిచ్చిన్న క్రమ సంఖ్య ఇవ్వవలెను. ముందుగా వ్యక్తి కమతములకు క్రమ సంఖ్యలు ఇచ్చి తరువాత సమిష్టి కమతములకు చివరగా సంస్థాగత కమతములకు వరుస నెంబరు ఇవ్వవలెను. ఉదాః 113 వ్యక్తి కమతములు, 30 సమిష్టి కమతములు, 10 సంస్థాగత కమతములు వున్నచో ముందుగా వ్యక్తి కమతములకు 1 నుండి 113 వరకు వరుస నెంబరు ఇవ్వవలెను. తరువాత సమిష్టి కమతములకు 114 నుండి ప్రారంభించి 143 తో ముగించవలెను. చివరగా సంస్థా కమతములకు 144 నుండి ప్రారంభించి 153 తో ముగించవలెను

2 వ గడి – సాగుదారు పేరుః

14.8 సులభముగా గుర్తించుటకొరకు సాగుదారు పూర్తి పేరుతో బాటు తండ్రి పేరు లేక భర్తపేరు వ్రాయవలెను.

3వ గడి – కమతపు స్థాయిః

కమతపు స్థాయి  వ్యక్తి అయినచో (1), సమిష్టి అయినచో (2), సంస్థ అయినచో (9) అని ఈ గడినందు కోడ్ నెంబరు నమోదు చేయవలెను.

4వ గడి – సాంఘిక వర్గముః

14.9 షె.కు/షె.తె. కమతముల యొక్క  సమాచారము చాలా అవసరమగు చున్నందున సాగుదారుల సాంఘిక స్థాయి ననుసరించి  వర్గీకరించుటకు  3 కోడులు ఇవ్వబడినవి.  సాగుదారు ఏ  సాంఘిక వర్గమునకు చెందితే ఆ కోడు వేయవలెను.  ఈ విషయములో గ్రామరెవెన్యూ అధికారి తనకు తెలిసినంతవరకుగాని లేక ఎవరినైనా విచారించిన తరువాత కోడు వేయవలెను.  సాగునారు షెడ్యూలు కులమునకు చెందినచో అతడు తప్పక హిందు లేక భౌద్ధ లేక సిక్కు మతమలకు చెందిన వారై యుండవలెను. ఇతర మతములకు చెందిన వారై యుండుటకు వీలులేదు.  షె.తె. వారు మాత్రము ఏ మతమునకైనను చెందిన వారై యుండవచ్చును.  సమిష్టి కమతములోని సాగుదారులు వేర్వేరు సాంఘిక వర్గముకు చెందిన వారైతే అధిక్యతగల సాగుదారు (ఎక్కువ విస్తీర్ణము కలిగి యున్నవారు గాని, లేదాయాజమాన్య నిర్ణయము తీసుకొనువారుగాని) ఏ వర్గమునకు చెందితే ఆ కోడ్ వేయవలెను. సంస్థాగత కమతము అయినచో కోడ్ 9 వేయవలెను.

**5వ గడి – సాగుదారుయొక్క లింగభేదము (పు/స్త్రీ/సంస్థ)**

14.10 సాగునారు పురుషుడైనచో పు (1) స్త్రీ అయినచో స్త్రీ (2) అని వ్రాయవలెను.   సంస్థలకు 9 అని వ్రాయవలెను.

6 మరియు 7 గడులు – సర్వే సబ్ డివిజన్ నెం . మరియు విస్తీర్ణముః

14.11 ఒక సాగుదారు కమతమునకు ఆ గ్రామములో నున్న మొత్తము భూమికి చెందిన  సర్వే/ సబ్ డివిజన్ నెంబర్లన్నింటిని ఆరోహణ క్రమములో వ్రాసి, ఆయా సర్వే/సబ్ డివిజన్ నెంబర్లలో తన అనుభవములోనున్న (పూర్తిగా గాని పాక్షికముగా గాని) విస్తీర్ణములను 6వ గడిలో నమోదు చేయవలెను.  గ్రామ రెవిన్యూ రికార్డుల నుండి ప్రత్యేకముగ అడంగల్/ పహాణీల నుండి కమతపువారి విస్తీర్ణములను నమోదు చేయుటకు ఈ క్రింద పద్ధతి అవలంబించవలెను.

14.12 అడంగలు/పహాణిలలో సర్వే/సబ్ డివిజన్ నెంబర్లు వరుస క్రమమున వ్రాసి యుండును. మొదటి సర్వే/సబ్ డివిజన్ నెంబరులోని భూమి ఎంతమంది అధీనములో నున్నదో  సంబంధిత సాగుదారుల కమతముల క్రింద ఆ విస్తీర్ణములను నమోదు చేయవలెను. ఈ విధముగ ప్రతి సర్వే/సబ్ డివిజన్ల భూమిని వరుస క్రమమున సంబంధిత కమతముల క్రింద నమోదు చేసిన, ఆ గ్రామములోని అన్ని సర్వే/సబ్ డివిజన్ నెంబర్లు వాటికి చెందిన భూమి మొత్తమును గణించుటకు వీలగును. ఈ గణనకు వాస్తవ సాగుదారునే బేసిక్   యూనిట్గా తీసుకున్నాము కాబట్టి అతనియాజమాన్యములో నున్న సర్వే/సబ్ డివిజన్ నెంబర్లనే నమోదు చేయవలసియున్నది.  స్వంతదారు  భూమిని  కౌలుకు యిచ్చినట్లయితే ఆ భూమి కౌలుకు తీసుకున్నవాని పేరు ఎదుట నమోదు చేయబడుతుంది కాని స్వంతదారు పేరు ఎదుట కాదు.

14.13 కమతము యొక్క  విస్తీర్ణమంతయు సాగులో నుండనక్కర లేదు.  కొంతభాగము యితర పడవా భూమి అయివుండవచ్చును లేక సాగుకు అందుబాటులో లేని భూమి అయివుండవచ్చును.  లేక సాగుక యోగ్యమైన బంజరు భూమి కావచ్చును.  7వ గడిలో విస్తీర్ణము వ్రాయునప్పుడు, భౌగోళిక విస్తీర్ణమునే

వ్రాయవలెను గాని, సాగుచేసిన విస్తీర్ణము మాత్రమే కాదు. ఒక సర్వే/సబ్ డివిజన్ నెంబరులోని భూమి ఒకరికంటె ఎక్కువ మంది ఆధీనములో సాగులోనున్న సంబంధిత సాగుదారు అనుభవములోనున్న భాగము యొక్క భౌగోళిక విస్తీర్ణమునే నమోదు చేయవలయును గాని ఆ సర్వే/సబ్ డివిజన్ నెంబరు యొక్క మొత్తము విస్తీర్ణమును కాదు. విస్తీర్ణమును ఎ.సెంట్లలో వ్రాయవలెను. ఒకవేళ పహాణీలో ఎ-గుంటలలో వున్నచో దానిని సెంట్లలోనికి మార్చి ఎ.సెంట్లలో వ్రాయవలెను. (మార్పిడి పట్టిక అనుబంధము- IX లోయివ్వబడినది.)

14.14 ఒక సాగుదారు యొక్క సర్వే/సబ్ డివిజను నెంబర్లు, విస్తీర్ణము నమోదు చేసి వాటి మొత్తమును ఎరుపురంగు ఇంకుతో వేసిన పిదప మరియొక సాగుదారుని నమోదు చేయవలెను. ఈ విధముగా గ్రామ నివాస సాగుదారులందరిని నమోదు చేసిన తరువాత, ఆ గ్రామనివాస సాగుదారులుగా పరిగణింపబడినట్టి వారి (అనగా ఇతర మండలములలో నివసించుచూ ఈ గ్రామములో సాగుచేయువారు) వివరములు వ్రాయవలెను. వాటిని కూడ వ్రాసిన తరువాత, గ్రామమునకు మొత్తము సర్వే/సబ్ డివిజన్ నెంబర్ల విస్తీర్ణమును కూడి వేయవలెను.

14.15 గత వ్యవసాయ గణన యందు సమిష్టి కమతము నిర్ధారణ విషయంలో ప్రాథమిక కార్యకర్తకు కొంత కష్టము కలిగినది. అందువలన వ్యక్తిగత, సమిష్టి కమతము మధ్య వ్యత్యాసమును తెలుసుకొనవలసిన అవసరము ఉన్నది. వ్యక్తి కమతము అనగా ఒకవ్యక్తిగాని, ఒకే కుటుంబమునకు చెందిన వ్యక్తుల సముదాయముగా సాగు చేయు కమతమను వ్యక్తి కమతముగా నమోదు చేయాలి. రెండు వేరు వేరు కుటుంబములకు చెందిన వ్యక్తులు కలిసి కొంత భూమిని సమిష్టిగా గాని, భాగస్తులుగా గాని సాచు చేయుచున్న అట్టి కమతమును సమిష్టి కమతముగా నమోదు చేయాలి. ఇద్దరు అన్నదమ్ములు ఒకే వంట శాల భోజనము చేయుచూ వేరువేరుగా ఎవరికి వారు సాగు చేసుకుంటున్నయెడల అట్టి సాగుభూమిని వ్యక్తి కమతముగా నమోదు చేయాలి. కొన్ని సందర్భాలలో లాండురికార్డుల ప్రకారము సమిష్టి కమతము అయి ఉంటున్నప్పటికీ అన్నదమ్ములు ఇద్దకల వేరు వేరుగా నివసించుచున్నా, భాగములుగా పంచుకొని సాగు చేయుచున్న అట్టి కమతములను వ్యక్తగత కమతములుగా నమోదు చేయాలి. కొన్ని సందర్భాలలో ఒక సమిష్టి ఖాతాలో వున్న భూమిని ఒకరికన్నా ఎక్కువ మంది అదనంగా ఉండి వారు భాగాలుగా పంచుకొని ఎవరికి వారు సాగు చేసుకొనుచున్న అట్టి కమతములను వ్యక్తిగత కమతములుగా నమోదు చేయాలి కాని సమిష్టి కమతముగా నమోదు చేయరాదు.

**8 వ గడి – ఇతర గ్రామములలో నున్న భూమిః**

14.16 సాగుదారు అదే మండలములోని ఇతర గ్రామములలో సాగు చేయు విస్తీర్ణమును 8వ గడిలో వ్రాయాలి. సంబంధిత గ్రామరెవెన్యూ అధికారి పంపిన ఎల్-2 ప్రకారము నివాస సాగుదారునకు ఇతర గ్రామములలో నున్న భూముల విస్తీర్ణమును గ్రామముల వారీగా ఈ గడిలో వ్రాయవలెను. సర్వే/సబ్ డివిజన్ నెంబర్లవారీగా ఇందులో కాపీ చేయనవసరము లేదు. విస్తీర్ణము ఎ. గుంటలలో నున్నయెడల, ఎ. సెం .గా మార్చి వ్రాయవలెను.

**9వ గడి – సాగుదారు మొత్తము విస్తీర్ణముః**

14.17 7,8 గడులను కలుపుకొనగా వచ్చినది సాగుదారు కమతపు మొత్తము విస్తీర్ణమగును. అనగా ఆ గ్రామములో నున్న భూమి, ఇతర గ్రామములో నున్న భూమి కలిపి 9 వ గడిలో వ్రాయవలెను.

**10 వ గడి – సైజు క్లాసు కోడుః**

14.18 9వ గడిలోని పూర్తి కమతపు విస్తీర్ణమును బట్టి దానికి చెందిన కోడ్ 10 వ గడిలో వ్రాయవలెను. కమతముల వర్గీకరణ, వాటియొక్క కోడులు ఈ క్రింద పట్టికనందు ఇవ్వబడినవి.

| క్రమ సంఖ్య | కమతపు పరిమాణ తరగతి సైజు క్లాసు ఎ.సెం . నుండి ఎ.సెం . వరకు | కోడు నంబరు |
|---|---|---|
| 1 | 1.23 వరకు | 01 |
| 2 | 1.24 నుండి 2.46 వరకు | 02 |
| 3 | 2.47 నుండి 4.93 వరకు | 03 |
| 4 | 4.94 నుండి 7.40 వరకు | 04 |
| 5 | 7.41 నుండి 9.87 వరకు | 05 |
| 6 | 9.88 నుండి 12.35 వరకు | 06 |
| 7 | 12.36 నుండి 18.52 వరకు | 07 |
| 8 | 18.53 నుండి 24.70 వరకు | 08 |
| 9 | 24.71 నుండి 49.41 వరకు | 09 |
| 10 | 49.42 మరియు ఆ పైన | 10 |

11 వ గడి రిమార్కులుః

14.19 సాగుదారునకు నివాస గ్రామములో కాక మండలములోని ఇతర గ్రామములలో నున్న భూమి అనగా ఎల్ 1 లో 8 వ కాలములో నమోదైన భూములకు చెందిన గ్రామముల పేర్లు ఈ గడిలో వ్రాయాలి. ఆయా గ్రామముల నుండి ఎల్ -2 ఫారములు వచ్చిన తరువాత విస్తీర్ణమును గ్రామముల వారీగా (విస్తీర్ణమును 8 వ గడిలోను, గ్రామము పేరు 11 వ గడిలోను) వ్రాయాలి.

14.20 గ్రామమునకు పట్టిక – 1 తయారు చేయుటకు ఆ గ్రామమునకు సంబంధించిన కమతముల జాబితా ఫారము ఎల్-1 సమకూర్చుతుంది. ఈసారి ప్రతి గ్రామ రెవిన్యూ అధికారి సంగ్రహ పట్టికను ఫారము ఎల్-1 ఆధారముగా తయారు చేయవలెను. దీని వలన ఫారం ఎల్-1 కంప్యూటరీకరణ చేస గ్రామ టేబుల్ -1 జెనరేట్ చేసినప్పుడు డేటా ఎంట్రీ తప్పులు మరియు డేటాలో తప్పులు సరిచూసుకొనవచ్చును.

15. **గ్రామములో సాగు చేయు నివాసేతర సాగుదారుల జాబితా ఎల్ – 2**

15.1 ఒక గ్రామములో సాగు చేయుచు, ఆ మండలములోని ఇతర గ్రామములలో నివసిస్తున్న వారి వివరములు ఇందులో వ్రాయాలి. ప్రతి గ్రామమునకు వేరు వేరు ఫారములలో వ్రాయాలి. అట్లా వ్రాసి

నివాస గ్రామమునకు సంబంధించిన గ్రామరెవిన్యూ అధికారి పంపినచో అక్కడ వంతు కమతములను ఏకీకృతము చేయుటవీలగును, ఫారము హెచ్ ను పంపవలసి వచ్చినప్పుడు కూడ ఈ ఫారము రిఫరెన్సుగా ఉపయోగించుకొనవచ్చును.

15.2 ఎల్ 2 ఫారము గుర్తింపు బ్లాకులో రెండు భాగములున్నవి.

ఎ- సాగుదారు భూమి సాగు చేయుచున్న గ్రామము వివరములు.

బి- సాగుదారు నివసించుచున్న గ్రామము పేరు వ్రాసి దానికి సంబంధించిన కోడు వ్రాయాలి.

ఈ ఫారములోని వివరములు ఎవరికి పంపవలసినది పార్టు బి ని బట్టి తెలుసుకొనవచ్చును.

1వ గడి – వరుస నెంబరుః

మొదట వ్యక్తి కమతములకు క్రమసంఖ్య ఇవ్వవలెను. తరువాత సమిష్టి కమతములకు ఆ తరువాత సంస్థాగత కమతములకు క్రమసంఖ్య ఇవ్వవలెను.

15.3 సాగుదారులకు క్రమసంఖ్య ఇవ్వవలసిన పద్ధతిః

ఉదాః వ్యక్తి కమతములు 100 ఉన్నచో వాటికి 1 నుండి 100 వరకు క్రమసంఖ్య ఇవ్వవలెను. ఆ తరువాత సమిష్టి కమతములు వ్రాయవలెను. సమిష్టి కమతములు 30 వున్నచో వాటికి 101 నుండి 130 వరకు క్రమసంఖ్య ఇవ్వవలెను. సంస్థాగత కమతములకు తదుపరి క్రమసంఖ్య 131 నుండి వ్రాయవలెను.

**2 వ గడి – సాగుదారు పేరుః**

15.4 సాగుదారు పూర్తి పేరు, తండ్రి/భర్త పేరుతో సహా ఇవ్వవలెను.

**3వ గడి – కమతపు స్థాయిః**

15.5 కమతపు స్థాయి వ్యక్తి అయినచో (1), సమిష్టి అయినచో (2), సంస్థ అయినచో (9) అని కోడ్ నెంబర్లు ఇందులో వ్రాయవలెను. ఒకే గ్రామమునకు సంబందించిన నివాసేతర సాగుదారులు తక్కువ వుంటారు కాబట్టి ప్రతి గ్రామమునకు వేర్వేరు ఫారములు వ్రాయమని చెప్పటమైనది. ఫారములో నివాసేతర సాగుదారులను వ్రాసేటప్పుడు ముందు వ్యక్తి కమతములు తరువాత సమిష్టి ఆ పైన సంస్థా కమతములను వ్రాయవలెను.

**4 వ గడి- సోషల్ గ్రూపుః**

15.6 సాగుదారు ఏ సాంఘిక వర్గమునకు (సోషల్ గ్రూపుకు) చెందితే ఆ కోడు వేయవలెను ఒక వేళ సమిష్టి కమతము అయి వేరువేరు సాంఘిక వర్గము లకు చెందిన వారైనచో ఎక్కువ కవతములను సాగుచేయు వ్యక్తియొక్క సాంఘిక వర్గం కోడ్ వేయవలెను.

**5 వ గడి – సాగుదారు పు/స్త్రీః**

15.7 సాగుదారు పురుషుడైనచో పు (1), స్త్రీ అయినచో (2) అని వ్రాయవలెను. సంస్థ అయినచో (9) వ్రాయవలెను.

**6,7 వ గడులు –సర్వే/సబ్ డివిజను నెంబర్లు మరియు వాటి విస్తీర్ణముః**

15.8 ఆ గ్రామములో నివాసేతర సాగుదారు సాగుచేయు సర్వే/సబ్ డివిజను నెంబర్లు, వాటి విస్తీర్ణములుఈ గుడులలో వ్రాయవలెను. ఒక నివాసేతర సాగుదారు వివరములు వ్రాసిన తరువాత అతనికున్న సర్వే

సెంబర్ల విస్తీర్ణము మొత్తములను వ్రాయవలెను. అట్లాగే ఒక్కొక్క గ్రామములోనున్న నివాసేతర సాగుదారులందరి వివరములు వ్రాసిన తరువాత మొత్తము వేయవలెను. సర్వే సెంబర్ల విస్తీర్ణము గ్రామమునకు కూడి వేయవలెను. ఎన్ని గ్రామములకయితే ఎల్ -2 పంపుతున్నారో, వాటి మొత్తము వేసుకున్నయెడల అది ఎల్-3 పూర్తి చేయుటకు ఉపయోగపడును.

**8వ గడి-రిమార్కులుః**

7వ కాలములో నమోదుచేసిన విస్తీర్ణమునకు ప్రస్తుత మరియు గత సంవత్సరములలో అనగా 2010-11 మరియు 2009-10లలో భూవినియోగ వివరములు పేర్కొనవలయును.

**16. గ్రామగోష్వారా ఎల్-3**

16.1 గ్రామములోని మొత్తము సర్వే/సబ్ డివిజను సెంబర్ల విస్తీర్ణము ఎల్-1, ఎల్-2లలో నమోదు కాబడినవా లేక కొన్ని వదిలి పెట్టబడినవా అని సరిచూచుటకు ఈ ఫారము ఉపయోగపడును. సాగు కమతములలోనికిరాని విస్తీర్ణము అనగా ప్రభుత్వ అడవులు, బంజరు భూములు మొదలగునవి 2015-16 వ సంవత్సరము గ్రామ గోష్వారా ఆధారముగా వర్గీకరించి ఈ ఫారములో చూపవలసియున్నది. వ్యవసాయ మౌళిక సదుపాయములు కూడా ఈ ఫారములో చూపవలెను. ఈ షెడ్యూలును కంప్యూటరీకరణ చేయడం జరుగుతుంది. కావున గ్రామ రెవెన్యూ అధికారి ఈ ఫారములోనిఅంశములన్నింటిని సమగ్ర విచారణ పిమ్మట పూరించవలెను. ఈ ఫారములో నాలుగు బ్లాకులు ఇవ్వబడినవి.

16.2 ఎ-బ్లాకుః గుర్తింపు బ్లాకులోని 11 అంశములను పూర్తి చేయవలెను. గ్రామము యొక్క మొత్తము విస్తీర్ణము హెక్టార్లలో 11 అంశమునందు నమోదు చేయాలి.

16.3 బి-బ్లాకుః గ్రామ భౌగోళిక విస్తీర్ణముల వివరములను ఈ బ్లాకులో పూర్తి చేయవలెను. ఎల్-1 ఎల్-2 ఈ గ్రామము నుండి ఇతర గ్రామములకు పంపిన ఎల్-2లలో గ్రామ మొత్తమునకు వచ్చిన సర్వే/సబ్ డివిజను సెంబర్ల విస్తీర్ణమును 1, 2 అంశములలో నాలుగురకముల కమతములలో అనగా వ్యక్తిగత, సమిష్టి, సంస్థాగత మరియు మండలము వెలుపల గత నివాసదారుల కమతములు అని చూపవలెను.

16.4 కమతములోనికి రాని భూమిని, భూవినియోగమును బట్టి 5 విభాగములుగా విభజించి, సంబంధించిన వాటి కెదురుగా వివరములు వ్రాయవలెను. భూవినియోగమును బట్టి విభజింపబడిన విభాగములు ప్రాథమిక సిబ్బందికి తెలిసినవే. వ్యవసాయేతరములకు ఉపయోగించిన భూమిలో గ్రామ కంఠం (విలేజి సైటు), నదులు,రోడ్లు, భవనములు, కాలువలు మొదలగు వాటి క్రిందనున్న భూములు చేరుతాయి.

16.5 1 నుంచి 3 వ అంశము వరకు వచ్చిన మొత్తము సర్వే/సబ్ డివిజను సెంబర్ల విస్తీర్ణములో నున్న మొత్తము సర్వే సెంబర్ల భౌగోళిక విస్తీర్ణమునకు సరిపోవుచున్నదా లేదా సరిచూచు కొనవలెను. అట్లా సరిపోక పోయినట్లయితే, ఫారము హెచ్ వ్రాసే ముందు మరల ఒకసారి ఎల్-1, ఎల్-2 లను పునఃపరిశీలించి తప్పులేమైనా వుంటే సరిదిద్దుకోవాలి.

16.6 సి.బ్లాకుః నివాస సాగుదారుల సాంఘిక వర్గీకరణ సీ-బ్లాకు నందు షె.కు, షె.తె., ఇతరులు మరియు సంస్థాగత కమతములను గ్రామ టేబుల్-1 నుండి తీసుకొని వ్రాయవలెను.

16.7 డి బ్లాకు: వ్యవసాయ కనీస వసతులు

ఈ బ్లాకు నందు గ్రామమునందు గల వ్యవసాయ వసతులను నమోదు చేయవలెను. వాటి యొక్క వివరణలు ఈ క్రింద ఇవ్వబడినవి.

1. గ్రామమునందలి సామాజిక చేరువులు: (సంఖ్య మాత్రము చేయవలెను)

గ్రామనునందు ఆక్వాకల్చరు (చేపల కొరకు) సంబంధించిన చెరువులను మాత్రమే లెక్కించి ఈ కాలమునందు వేయవలెను. గత 3 సంవత్సరాలలో ఒక్కసారి అయినను సదరు చెరువులు పంచాయితి/స్థానిక సంస్థలచే చేపల కొరకు వేలము వేయబడినవిగా ఉండవలెను. జులై, 2011 ముందు 3 సంవత్సరాలకు పైబడి దీర్ఘకాలిక కౌలుకు ఇవ్వబడియుండి గత 3 సంవత్సరాల కాలమునందు చేపల పట్టు కార్యక్రమము జరుగుచున్నచో వాటిని కూడా చేయవలెను.

2. పబ్లిక్ గోదాములు: (సంఖ్య మాత్రము నమోదు చేయవలెను)

ఇచ్చట పబ్లిక్ అను పదము రైతులకు ఉపయోగుంచుటకు అనుకూలముగా ఉండునది. కాని యాజమాన్యమునకు సంబంధించినది కాదు. గోదాములు పబ్లిక్ మరియు ప్రైవేటువి కావచ్చును. రైతులు అందరకు ఉపయోగపడుటకు వీలుగా ఉండవలెను. అటువంటివి జులై, 2010 నుండి జూన్, 2011 వరకు మధ్య కాలములో ప్రభుత్వ లేదా ప్రైవేటు లేదా సహకార రంగములోని గోదాములను నమోదు చేయవలెను. నివాస గృహములందలి గోదాములు లెక్కలోనికిరావు. ఏరైతైనా వ్యక్తిగతముగా గోదాము కలిగియుండి వ్యవసాయ కార్యక్రమములకు ఉపయోగించినచో వాటిని కూడ లెక్కించరాదు. ఏదైనా కంపెనీలు గోదాములు కలిగియుండి దీర్ఘకాలిక లేక లీజుకు తీసుకొని వాటి స్వంత కార్యకలాపములకు వాడుకొనిచో వాటిని లెక్కించరాదు. ఎరువులు మరియు సిమెంటు కంపెనీ గోదాములు మరియు భారత ఆహార సంస్థ గోదాములు ఈ కాలమునందు చూపించరాదు.

**3. పబ్లిక్ శీతల గోదాములు: (సంఖ్య మాత్రము వేయవలను)**

రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను నిల్వ చేయుటకు గాను 2015-16 ప్రమాణ కాలములో ఉపయోగించిన శీతల గిడ్డంగులను లెక్కించి సంఖ్య వేయవలెను. పై 2వ అంశములోని సూచనలే ఇచ్చట కూడా వర్తించును.

**4. ఎరువులు/పురుగు మందల డీలర్ల సంఖ్య:**

ఇక్కడ డీలరు అనగా రైతులు ఎరువులు/పురుగుమందులు ఎవరి వద్దనుండి కొనెదరో

వారు అని అర్థము. ఇక్కడ క్రమం తప్పకుండా (జులై, 2015 నుండి జూన్, 2016 వరకు మధ్య కాలములో) నిర్వహించే దుకాణాదారు అయివుండి, మార్కెటింగు కార్యకలాపములను నిర్వహించే వారుగా ఉండి (రైతులకు అమ్ముఁవారు) శాశ్వత నిర్మాణము లేక భవనాలు ఉన్నవారిని లెకించవలెను. ఆగ్రో ఇండస్ట్రీ కార్పోరేషన్, రైతు సహకార సేవా సంస్థలకు చెందిన దుకాణములను మరియు రాష్ట్ర వ్యవసాయ శాఖ వారి అమ్మకపు కేంద్రములను కూడా పరిగణనలోనికి తీసుకొనవలెను.

**5. విత్తనముల డీలర్ల సంఖ్యః**

రైతులు ఎక్కడ నుండి విత్తనములు కొనెదరొ ఆ డీలర్లు లేక శాశ్వత ఔట్ లెట్ లను లెక్కించి వేయవలెను. విత్తన డీలర్ల సంఖ్య నమోదు చేయుటకు పై 4వ అంశములోని సూచనలు పాటించవలెను.

**6. సాదారణ వ్యవసాయ పరపతి సంస్థల సంఖ్యః**

వ్యవసాయమునకు రైతులకు అప్పులు ఇచ్చు సంస్థలు అనగా వాణిజ్య బ్యాంకులు, గ్రామీణ బ్యాంకులు, సహకార బ్యాంకులు, (ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మరియు ప్రాథమిక వ్యవసాయ సహకార మరియు గ్రామీణ అభివృద్ధి బ్యాంకు) రాష్ట్ర సహకార వ్యవసాయ మరియు గ్రామీణ బ్యాంకులను లెక్కించి వేయవలెను.

**7. పశువైద్య మరియు పశుగణ కేంద్రముల సంఖ్యః**

ఎచ్చటి నుండి రైతులు తమ పశువులకు వైద్య సేవలు పొందుతారో ఆ కేంద్రము పశు వైద్య మరియు పశుగణ కేంద్రము. ఆ కేంద్రము ప్రభుత్వ లేక ప్రైవేటుదైనను లెక్కించవలెను. ఆ కేంద్రములు రైతులకు సేవలు అందించే విధంగా ఉండవలెను.

**8. క్రమబద్ధీకరించిన మండీలు**

వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకము నిర్వహించు ప్రదేశముల సంఖ్యను నమోదు చేయాలి. గ్రామాలలో వారంలో ఒక రోజు నిర్వహించే సంతను ఈ అంశము క్రింద తీసుకొనరాదు.

**9. వ్యవసాయ పరపతి సంఘములుః**

ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘములు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘములు మరియు గ్రామీణ అభివృద్ధి బ్యాంకుల సంఖ్య ఇక్కడ వ్రాయవలెను. పై 6వ అంశములో నమోదైన వాటికంటే ఇచ్చట నమోదైనవి తక్కువ లేదా సమానముగా ఉండవలెను.

**10. గ్రామము సర్వ వాతావరణ అనుకూల రహదారి ద్వారా కలుపబడియున్నదా**

సర్వ వాతావరణ అనుకూల రహదారి అనగా సంవత్సరం పొడవునా రోడ్డు రవాణా జరుగునది. అది పక్కారోడ్డు కానక్కరలేదు. గ్రామమునకు అతి సమీపముగా ఉండవలెను. అతి సమీపము అనగారైతు ఉత్పత్తులను లారీలకు ఎగుమతి, దిగుమతికి 5 నుండి 10 నిమిషముల వ్యవధిలో నడిచి తీసుకొని వెళ్లుటకు వీలయినది అని అర్థము. పైన తెల్పిన అన్నియు వాటియొక్క కార్యాలయములు ఎక్కడ ఉన్నచో అక్కడనే నమోదు చేయాలి. ఒకవేళరెండు గ్రామములు సరిహద్దు ప్రక్కగా ఉన్నయెడల ఏ గ్రామము పేరు పై ఆఫీసు పని చేయుచున్నదో ఆ గ్రామములో లెక్కించవలెనుల అంశము 11 నుండి 15 వరకు వివరములు స్వంతగా అర్థము చేసుకొనవచ్చును.

**17. కమతపు షెడ్యూలు – హెచ్**

ప్రస్తుత వ్యవసాయ గణన 2015-16 లో కమతపు షెడ్యూలు హెచ్ మార్పు చేయబడినది. 20 గ్రామములలోని ప్రతి నివాస సాగుదారునకు ఈసారి సాగుదారుని పూర్తి కమతమునకు మార్పు చేయబడిన కమతపు షెడ్యూలులో ఒక్కొక్క లైనును ఒక్కొక్క సాగుదారుని వివరములు వరుస క్రమములో వ్రాయవలెను. గతములో ఒక్కొక్క సాగుదారునకు ఒక్కొక్క ఫారము నింపడము జరుగినది.

17.1 సాగు కమతము యొక్క ముఖ్య స్వాభావిక వివరములు అనగా భూస్వామ్యవిధము, కౌలుతదారీ, భూ వినియోగము, వనరులవారి విస్తీర్ణము, పైరుల విధానము, సాగుదారుకున్న ప్రతి సర్వే/సబ్ డివిజన్ నెంబరుకు సేకరించవలసియున్నది. ఒక సాగు కమతములోనున్న అన్ని సర్వే/సబ్ డివిజన్ నెంబర్లకు వివరములు వ్రాయవలెను. నివాస సాగుదారు, ఆ మండలములోని ఇతర గ్రామములోని భూమిని సాగుచేయుచున్నయెడల, ఆ వివరములు గులాబి ఫారము హెచ్ లో తెప్పించి వాటిని ఈ గ్రామ వివరములకు కలిపి పూర్తి కమతమునకు తెల్ల ఫారములో వ్రాయవలెను. ఫారము ఎల్-2 ను చూచి అందులో వ్రాసిన నివాసేతర సాగు దారులకు, సంబంధిత గ్రామ రెవెన్యు అధికారి నుండి వివరములు గులాబి రంగు ఫారములో తెప్పించుకోవలెను. పూర్తి కమతముల వివరములు వచ్చిన తరువాత వేరే పేపరు మీద మొత్తములు కూడి, ఆ మొత్తములను ఫారము – హెచ్ నందు నమోద చేయవలెను. నివాసేతర సాగుదారులు మండలము వెలుపల ఉండి ఈ గ్రామములో సాగుచేయుచున్నచో అట్టి సాగుదారుని నివాస సాగుదారులుగా చూపవలెను.

17.2 మార్పు చేయబడిన ఫారము హెచ్ 8 భాగములుగా విభజింపబడినది.

1. బ్లాకు ఎ 1 - గుర్తింపు బ్లాకు
2. బ్లాకు ఎ 2 - సాగుదారుని వివరములు
3. బ్లాకు బి - కమతపు భౌగోళిక విస్తీర్ణము, ఉనికి
4. బ్లాకు సి - భూస్వామ్యము, కౌలుదారి స్థితి
5. బ్లాకు డి - భూ వినియోగము
6. బ్లాకు ఇ - బావులు మరియు గొట్టపు బావుల సంఖ్య
7. బ్లాకు ఎఫ్ - వనరులవారి నీటి పారుదల అయిన నికర విస్తీర్ణము
8. బ్లాకు జి - పంటల వారి విస్తీర్ణము

**ఎ 1 గుర్తింపు బ్లాకుః**

17.3 ఈ బ్లాకులో రాష్ట్రము, జిల్లా, మండలము మొదలగు వాటికి (1 నుండి 4 వ అంశము వరకు) పేర్లు వ్రాసి కోడ్ వేయవలెను. జిల్లా కోడ్ నంబరు కొరకు అనుబంధము- ని చూడండి. మండలము/బ్లాకుల కొరకు 2011 జనాభా గణన కోడ్ నెంబర్లు వాడవలెను.

8 వ అంశము – గ్రామ రెవెన్యూ అధికారి పూర్తి పేరు వ్రాయవలెను.

**ఎ2 సాగు వివరములు**

**అంశము 1**: వరుస సంఖ్యః ప్రతి ఒక్క సాగుదారునికి ఒకటితో మొదలుకొని క్రమసంఖ్యయివ్వవలెను.

**అంశము 2(i)** సాగుదారుని పేరు (తండ్రి/భర్త) పేరులతో సహా వ్రాయవలెను.

**అంశము 2(ii):** ఆ గ్రామము యొక్క టేబుల్-1 తయారు చేయుటకు ఫారము ఎల్-1 లో నింపిన వివరముల

ఆధారముగా గ్రామరెవెన్యూ అధికారి సాగుదారునియొక్క భూమి వివరములు ఎన్ని సర్వే/సబ్ ఉన్నవో వాటి మొత్తము నంబరు నమోదు చేయవలెను. (అనగా ఒక సాగుదారు 5 సర్వే/సబ్ డివిజన్లులో సాగు చేయుచున్న ఎడల అంశము 2(11)లో 5 అని వ్రాయవలెను)

**అంశము 2(iii)** ఫారము ఎల్-1 లోని కాలము 1 ప్రకారము సాగుదారుని యొక్క వరుస సంఖ్య, ఎన్నిక కాబడిన గ్రామములోని సాగుదాయలందరూ కమతపు షెడ్యూలు హెచ్ నందు నమోదు కావలెను. ఎల్-1 ఫారములోని కాలము 1 లో చూపబడిన క్రమసంఖ్య మరియు కమతపు షెడ్యూలు కాలము 1 మరియు 1(111) లో చూపబడిన క్రమ సంఖ్యలు ఒకే విధంగా ఉండవలెను.

**అంశము 2(iv)** సాంఘిక వర్గము/ సోషల్ గ్రూపు: పెరుగుతున్న అవసరముల నిమిత్తము సాగుదారు ఏ సామాజిక వర్గమునకు చెందిన వారో చూపవలసిన అవసరము ఉన్నందున సాగుదారు ఏ సామాజిక వర్గమునకు చెందినవారో నమోదు చేయవలెను. (షెడ్యూల్డుకులాలు/షెడ్యూలు తెగలు/ ఇతరులు/ సంస్థాగత) ఎల్-1, ఎల్-2 లో చూపబడిన సామాజిక వర్గమునే నమోదు చేయవలెను.

**అంశము 2(v)** భూ విస్తీర్ణము: సాగుదారు మొత్తం సర్వేనంబర్ల విస్తీర్ణము అనగా గ్రామములో ఉన్న భూమి మరియు అదే మండలములో ఇతర గ్రామములలో ఉన్న ఈ కాలములో నమోదు చేయవలెను.

**అంశము 2(vi)** కమతపు విస్తీర్ణం మరియు సైజుల క్లాసు: ఈ క్రింద చూపిన విధముగా కమతములకు 10 సైజు క్లాసు కోడులు ఇవ్వబడిన అంశము 2 లో దానికి సంబంధించిన కోడ్ నమోదు చేయవలెను.

| క్ర . సంఖ్య | కమతపు పరిమాణ తరగతి సైజు క్లాసు ఎ.సెం. నుండి ఎ. సెం. వరకు | కోడ్ నంబరు |
|---|---|---|
| 1 | 1.23 వరకు | 01 |
| 2 | 1.24 నుండి 2.46 వరకు | 02 |
| 3 | 2.47 నుండి 4.93 వరకు | 03 |
| 4 | 4.94 నుండి 7.40 వరకు | 04 |
| 5 | 7.41 నుండి 9.87 వరకు | 05 |
| 6 | 9.88 నుండి 12.35 వరకు | 06 |
| 7 | 12.36 నుండి 18.52 వరకు | 07 |
| 8 | 18.53 నుండి 24.70 వరకు | 08 |
| 9 | 24.71 నుండి 49.41 | 09 |
| 10 | 49.42 మరియు ఆపైన | 10 |

**అంశము 2 (vii) భూస్వామ్యము, కౌలుదారి స్థితిః**

17.4 సాగుదారుని భూమి స్వంత భూమి కావచ్చును, కౌలుకు తీసుకున్నది కావచ్చును లేక ఇతర విధముగా సాగు చేయుచున్నది కావచ్చును. వీటిలో కొన్నింటి సముదాయము కూడ కావచ్చును. ఈ ఫారము బ్లాకు సి లో నమోదు చేసిన వివరములను బట్టి కోడ్ వేయవలెను.

ఈ కౌలుదారి విషయంలో వాస్తవిక స్థితి గురించి వివరములు సేకరించుటకు ప్రాథమిక సిబ్బంది తగు ప్రయత్నము చేయవలెను. తగురీతిలోఈ సమాచారమును గ్రామ రెవెన్యూ అధికారి సేకరించవలెను. సేకరించిన సమాచారము గోప్యముగా నుంచబడి అది గణాంక వివరములు నిమిత్తమై ఉపయోగించబడును. వ్యక్తివారీ సమాచారము బయట పెట్టరని,ఈ గణన క్రింద తయారు చేసిన రికార్డులు కోర్టులో దాఖలు చేయబడవని స్పష్టము చేయవలెను. ఇది ముఖ్యమైన విషయము కాబట్టి, గ్రామ రెవెన్యూ అధికారులు ఈ అంశముపై వాస్తవిక సమాచారములను సేకరించుటకు ప్రయత్నించవలెను. ఏ విధమైన రికార్డులు లేకుండా కేవలము మౌళిక ఒప్పందము (ఓరల్ అగ్రిమెంట్) తో కౌలు చేయుచుందురు. వారి వివరములు కూడా సేకరించి నమోదు చేయవలెను.

ఈ అంశమునకు సంబంధించిన కోడులు క్రింద ఇవ్వబడినవి. బ్లాకు సి లోనున్న వివరముల ప్రకారము దానికి సంబంధించిన కోడు చేయవలెను.

| క్రమ సంఖ్య | వివరములు | కోడు నం . |
|---|---|---|
| 1. | స్వంత భూమి, స్వంత సాగు | 1 |
| 2. | కొంత స్వంత భూమి, మరికొంత కౌలుకు తీసుకున్నది | 2 |
| 3. | మొత్తము కౌలుకు తీసుకున్నది | 3 |
| 4. | మొత్తము ఇతర విధముగా సాగు చేసినది. | 4 |
| 5. | కొంత స్వంతము మరికొంత ఇతర విధముగా సాగు చేసినది. | 5 |
| 6. | కొంత కౌలుకు తీసుకున్నది మరికొంత ఇతర విధముగా సాగు చేసినది. | 6 |
| 7. | కొంత స్వంతము, కొంత కౌలు, మరికొంత యితర విధముగా సాగుచేసినది. | 7 |

**అంశము 2(viii) - నీటి పారుదల స్థితిః**

17.5 నీటి పారుదలకు సంబంధించిన కోడులు ఈ క్రింద విధముగా ఇవ్వబడినవి.

| క్ర.సంఖ్య | వివరములు | కోడు నెం. |
|---|---|---|
| 1. | మొత్తము నీటిపారుదల అయినది | 1 |
| 2. | కొంతభాగమే నీటి పారుదల అయినది. | 2 |
| 3. | మొత్తము నీటిపారుదల కానిది | 3 |
| 4. | ప్రస్తుత పడవా భూమి<br>(2010-11లో పూర్తిగా ప్రస్తుత పడవాగా ను భూ కమతము) | 4 |

17.6 కమతము యొక్క నీటి పారుదల స్థితి 2010-11 సంవత్సరములో నీటి పారుదలను బట్టి నిర్ణయించవలెను.

**సర్వే సబ్ డివిజన్ నెంబరు వారి వివరములు**

**17.7** ఇంకా ఈ ఫారమలో ఆరు (6) (బి నుంచి జి వరకు) బ్లాకులున్నవి. ఈ వివరములు మొత్తం సర్వే/సబ్ డివిజన్ నెంబర్లు కలిపి ఒకే చోట వ్రాయవలసియున్నది. సాగుదారునకు ఇతర గ్రామములలో భూమివున్నయెడల వాటి వివరములు కూడ తెప్పించి వీటికి కలుపవలెను. కలుపునప్పుడు సర్వే/సబ్ డివిజన్ నెంబరువారీగా మరల ఇందులో వ్రాయనక్కరలేదు. వాటి మొత్తము తీసుకొని కలిపితే సరిపోతుంది.

**బి-బ్లాకుః కమతపు భౌగోళిక విస్తీర్ణపు ఉనికిః ( 3 నుంచి 5 వ గడివరకు)**

17.8 ఈగుడులలోని సమాచారము కమతపు విస్తీర్ణపు ఉనికిని తెల్పుతుంది. సాగు కమతమునకు నివాస గ్రామములో నున్న భూవిని 3 వ గడిలోను, అదే మండలములోని ఇతర గ్రామములో నున్న భూమిని 4వ గడిలోను, సాగుదారు వేరే మండలములో నివసిస్తూఈ గ్రామములో సాగు చేయచున్న భూమిని 5వ గడిలోను నమోదు చేయవలెను. 3,4,5 గడులలో వేసిన విస్తీర్ణములు కలుపుకుంటే కమతపు మొత్తము భౌగోళిక విస్తీర్ణమునకు సరిపోవలెను. 3,4 గడులలో ఎంట్రీ నమోదైనచో 5వ గడిలో ఎంట్రీ వుండదు అదే విధముగా 5వ గడిలో ఎంట్రీవున్న ఎడల 3 మరియు 4వ గడులలో ఎంట్రీలు వుండవు.

**సి-బ్లాక్ కమతపు భౌగోళిక విస్తీర్ణపు ఉనికిః ( 3 నుంచి 5వ గడివరకు)**

17.9 ఇదివరకు చెప్పినట్లుగా సాగుదారు యాజమాన్యములో నున్న భూమి కావచ్చును. కౌలుకు తీసుకున్నది వావచ్చును, లేక ఇతర విధముగా సాగుచేయుచున్నది కావచ్చును. వీటిలో కొన్నింటి సముదాయము కూడ కావచ్చును. కౌలుకు తీసుకున్నట్లయితే అది వేరు వేరు షరతులపై తీసుకొని వుండవచ్చును. అది నిర్ణీత పైకానికి గాని, నిర్ణీత ఫలసాయానికి గాని, ఫలసాయములో వాటాకు గాని, ఫలభోగాదికార తాకట్టుపై గాని, ఇతర షరతులపైన గాని కావచ్చును. కౌలుకు తీసుకున్న షరతులను బట్టి సంబంధిత గడులలో విస్తీర్ణమును వ్రాయవలెను. 14వ గడిలో నున్న విస్తీర్ణము 3 నుండి 5 కాలములలో నమోదు చేయ్యబడిన కమతపు భౌగోళిక విస్తీర్ణమునకు సరిపోవలెను. ఈ గడులలో వేసిన విస్తీర్ణము భౌగోళిక విస్తీర్ణమునకు సంబంధించివుండాలిగాని, సాగుచేసిన విస్తీర్ణమునకు పరిమితము కారాదు. 6.12 మరియు 13 గడులు కూడి 14న గడిలో వేయవలెను.

**డి-బ్లాక్ భూవినియోగము ( 15 నుంచి 23 వ గడి వరకు)**

17.10 ప్రతి సంవత్సరము వ్రాయుచున్న గ్రామ గోష్వారాలో వాడబడిన భూవినియోగముయొక్క 9 వర్గముల గురించి తేలిసినదే. కాని ప్రస్తుత వ్యవసాయ గణన నిమిత్తం, భూవినియోగముయొక్క 9 వర్గములు 6 వర్గములుగా కుదింపబడినవి. శాశ్వత పచ్చిక బీళ్లు, ఇతర మేపుడు భూములు, వివిధ వృక్ష జాతులు తోపులు అనునవి ఒకే వర్గముగాను, అనగా సాగుచేయని ఇతర భూములుగా చేయబడినవి. అదే విధముగా సాగుకు అందుబాటులో లేని భూమి అను వర్గము క్రింద అడవులు, వ్యవసాయేతర ఉపయోగము క్రింద భూములు, బంజరు మరియు సాగు లాయకి కాని భూములు చేర్చబడినవి. ఈ 6

వర్గముల గురించి నిర్వచనములలో వివరించడమైనది. 23వ గడిలోని విస్తీర్ణము కమతపు భౌగోళిక విస్తీర్ణమునకు సరిపోవలెను.

సాగు విస్తీర్ణము 6 ప్రధాన వర్గముల గురించి నిర్వచనములలో వివరించడమైనది.

| 6 వర్గములు | 9 వర్గములు |
|---|---|
| 1. విత్తిన/నాటిన నికర విస్తీర్ణము | 1. విత్తిన/నాటిన నికర విస్తీర్ణము |
| 2. ప్రస్తుత పడవాలు | 2. ప్రస్తుత పడవాలు |
| 3. ప్రస్తుత పడవాలు కాక ఇతర పడవా భూములు | 3. ప్రస్తుత పడవాలు కాక ఇతర పడవాలు |
| 4. పడవా భూములు కాకుండా సాగు చేయని ఇతర భూమి | 4. శాశ్వత పచ్చిక బీళ్లు ఇతర మేపుడు భూములు |
| 5. సాగుకు యోగ్యమైన బంజరు భూమి | 5. నికర విస్తీర్ణములో చేర్చబడని వివిధ వృక్షజాతులు, తోపులు |
| 6. సాగుకు అందుబాటులో లేని భూమి | 6. సాగుయోగ్యమైన బంజరు భూమి |
| | 7. అడవులు |
| | 8. వ్యవసాయేతరములకు ఉపయోగించిన భూమి |
| | 9. బంజరు మరియు సాగుకు పనికిరాని భూమి |

**ఇ- బ్లాక్ బావులు మరియు గొట్టపు బావుల సంఖ్య ( 24 నుంచి 29వ గడి వరకు)**

17.11 బావులు, గొట్టపు బావుల నుండి నీరు తోడుటకు ఉపయోగించు ఇంధనమును బట్టి బావులను వర్గీకరించవలెను. ఒకే బావి లేక గొట్టపు బావి నుండి విద్యుత్ మరియు డీసిల్ ఇంజన్ల ద్వారా నీరు తోడు చుండిన, ఆ బావిని విద్యుత్తును ఇంధనముగా ఉపయోగించు బావి క్రింద పరిగణించవలెను. త్రవ్వకపు బావిలో నీటి ఊటను పెంచుటకు బోరు వేసిన దానిని త్రవ్వకపు బావిగా చూపించవలెను.

17.12 బావుల ఉనికిని బట్టి అనగా అవి ఏ కమతములోని సర్వే/ సబ్ డివిజన్ నెంబరులో ఉండే ఆ కమతములోనే నమోదు చేయవలెను. ఒక్కొక్కప్పుడు బావి ఒకరి కమతములో ఉండి వేరొక కమతము వారు ఉపయోగము పొందుచుండవచ్చును. అటువంటప్పుడు ఆ బావి ఏ సర్వే నెంబరులో వున్నదో చూచుకొని ఆ సర్వే నెంబరుకు సంబంధించిన కమతములో నమోదు చేయవలెను.

**ఎఫ్-బ్లాక్ వనరుల వారి నికర విస్తీర్ణము ( 30 నుండి 35వ గడివరకు)**

17.13 ప్రతి నీటి వనరు క్రింద నీటి పారుదల అయిన నికర విస్తీర్ణమును మాత్రమే దానికి సంబంధించిన గడిలో వ్రాయవలెను. సంవత్సరములో కొంత భూమి ఒకటి కన్న ఎక్కువ నీటి వనరుల ద్వారా పారుదల చేయబడినట్లయితే ప్రధానమైన నీటి వనరు ఏదైతే దాని క్రింద పారుదల అయినట్లు నికర విస్తీర్ణమును నమోదు చేయవలెను. అనగా కొంత భూమి ఒక సంవత్సరములో ప్రభుత్వ కాలువ ద్వారా మరియు స్వంత బావి ద్వారా నీటి పారుదల అయినచో ఆ భూమి మొత్తము విస్తీర్ణము ప్రధాన నీటి వనరైన ప్రభుత్వ కాలువ క్రింద నమోదు చేయవలెను. ప్రభుత్వ కాలువ ద్వారా కంటే బావి ద్వారానే ఎక్కువ

పర్యాయములు నీటి పారుదల జరిగినప్పటికి  ప్రభుత్వ కాలువ క్రిందే నికర విస్తీర్ణమును నమాదు చేయవలెను.  ప్రాజెక్టు నీటి ద్వారా చెరువులను నింపి పొలములకు నీరు సరఫరా చేసిన వాటి విస్తీర్ణము చెరువుల క్రిరద కాక ప్రాజెక్టులక్రింద (అనగా కాలువల క్రింద) నమో చేయవలెను.

**జి-బ్లాక్  పంటల వారి విస్తీర్ణము ( 36 నుంచి 53వ గడి వరకు)**

17.14 సాగు కమతములోని పంటల  విస్తీర్ణమును వ్రాయునప్పుడు ప్రతి పంటకు విడిగా నీటి పారుదల అయిన విస్తీర్ణము నీటి  పారుదల కాని విస్తీర్ణము వ్రాయుటకు ఏర్పాటు చేయబడినది.  ఒక ఫారములో 5 పంటలు వ్రాయవచ్చును. కమతపుదారు ఐదు పంటల కన్న ఎక్కువ పంటలు పండించిన యెడల అదనపు ఫారమును ఉపయోగించవలెను.  పంట పేరు  వ్రాస్తూ కోడ్ కూడ వేయవలెను.  మొదట ఖరీఫ్ పంటలు వ్రాసి తరువాత   రబీ పంటలు వ్రాయవలెను.   మిశ్రమ  పంటలు పండించినచో విత్తిన నిష్పత్తి ప్రకారం విస్తీర్ణములు అంచనా వేసి వ్రాయవలెను.  కమతపుదారు ఒక సర్వే/సబ్ డివిజనులో ఖరీఫ్ మరియు రబి సీజనులలో ఒకే పంటను పండించినచో ఆరెండు సీజనులలో విత్తిన విస్తీర్ణమును కలిపి చూపించవలెను.  ఉదాహరణకు ఒకే సర్వే/సబ్ డివిజనులో ఖరీఫ్ సీజనులో 2.00 ఎకరాలు వరి పండించి మరల రబి సీజనులో అదే విస్తీర్ణములో వరి పండించినచో మొత్తము 4.00 ఎకరాలు వరిపంట క్రింద నమోదు చేయవలెను.

17.15 ప్రతి పంటకు సంబంధిత కోడ్ వేయవలెను.

17.16 పంటల కోడ్ లు అనుబంధము IX లో  ఇవ్వబడినవి.  సాగుదారు ఏ పంటలు పండిస్తే ఆ పంటలన్నింటిని నమోదు చేసి వాటికి సంబంధించిన కోడ్ లు వేయవలెను.

17.17 53వ గడి యందు మొత్తము పంటలు (కోడ్ 9999)
(51+52)

**18. వంతు కమతముల ఏకీకరణ పద్ధతి**

18.1 ఈ ఏకీకరణ పద్ధతి గురించి ఇది వరకే చర్చించడమైనది.  ఒక సాగుదారు ఒకటి కన్న ఎక్కువ గ్రామములలో సాగు చేయుచున్నప్పుడు అతని నివాస గ్రామములో వంతు కమతములను ఏకీకరణ చేయటం జరుగుతుంది.  కాని ఇది మండలములో నున్న గ్రామములకే వర్తిస్తుంది.  కమతపు విస్తీర్ణము ఆ మండలము వరకే పరిమితమైయున్నది.  సాగుదారుకు వేరే తహశీల్ లలో కూడ భూమి వున్న యెడల అవి వేరు వేరు కమతములుగా ఆయా తహశీల్ లలో నమోదు చేయబడుతుంది.

18.2 సంస్థ కమతపు విస్తీర్ణము కూడ ఒక్కొక్క సారి ఒక గ్రామముకన్న ఎక్కువ గ్రామములలో నుండవచ్చును.  ఆ గ్రామములన్ని ఆ మండలములోనే వున్నట్లయితే, ఆ సంస్థ యొక్క ముఖ్య కార్యాలయము ఏ గ్రామములో వుంటే అక్కడ ఏకీకరణ చేయవలెను. ఆ మండలములో కాక వేరే మండలములో ఉన్నట్లయితే అక్కడ వేరే కమతముగా నమోదు చేయబడుతుంది.

18.3 సాగుదారునకు నివాస గ్రామములోనే భూమియున్నయెడల సర్వే/ సబ్ డివిజన్ నెంబరు వారి వివరములు ఫారము హెచ్ లో వ్రాసి, గడులు నిలువుగా కూడి మొత్తము వేసినచో పూర్తి కమతపు వివరములు వచ్చును.  అతనికి మండలములోని ఇతర గ్రామములలో కూడ భూమి వున్నయెడల

సంబంధిత గ్రామరెవెన్యూ అధికారి నుండి గులాబీరంగు ఫారము హెచ్ లో వివరములు తెప్పించి అవి కలిపినచో పూర్తి కమతపు వివరములు వచ్చును.

18.4 గ్రామ రెవిన్యూ అధికారులు తగు శ్రద్ధ వహించి ఈ ఏకీకరణ వదలి పెట్టకుండ చేయవలెను. ఇది చాలా ముఖ్యము. లేనిచో కొన్ని వివరములు లెక్కలోకి తీసుకోకుండ మిగిలి పోతాయి. రెవెన్యూ ఇన్ స్పెక్టరు కూడ ఈ విషయములో తగు శ్రద్ధ తీసుకొని ఇతర గ్రామ రెవెన్యూ అధికారుల నుంచి వంతు కమతముల వివరములు తెప్పించి ఏకీకరణ సక్రమముగా జరుగునట్లు చూడవలెను.

19 పట్టణ నివాస సాగుదారులు

19.1 నగరములలో, పట్టణములలో నివసించుచున్న సాగుదారుల విషయములో జాగ్రత్తలు తీసుకొనవలెను. పట్టణ ప్రాంతములో నివసించుచు గ్రామములో సాగు చేయుచున్నయెడల ఆ సాగుదారును గ్రామ నివాసిగానే భావించి వ్రాయుట ఒక పరిష్కారము. ఇతర మండలములలో నివసించుచు గ్రామములో సాగుచేయుచున్న వారి విషయములో కూడ ఇట్టి నిర్ణయమే చేయడమైనది. పట్టణ ప్రాంత నివి ఒకటి కన్నా ఎక్కువ గ్రామములలో సాగుచేసిన సందర్భములుండవచ్చును. అపుడు ఆ సాగు విస్తీర్ణములన్నియు ఒకేచోట ఏకీకరణ చేయవలసివుంది.

19.2 ఈ సమస్య పరిష్కారమునకై ఒక నిర్ణయము తీసుకొబడినది. అదేమనగా, గ్రామరెవెన్యూ అధికారి పట్టణ నివాస సాగుదారుల వివరములు సంబంధిత మండల మరియు సహాయ గణాంకాదికారికి పంపవలెను. అతను సాగుదారుల ఫారములను పరిశీలించి అతనికి సాగుభూమి మండలములోని ఒకే గ్రామములో నున్నదో లేక ఒకటి కన్నా ఎక్కువ గ్రామములలో తెలుసుకొనును. మండలములోని ఒకే గ్రామములో మొత్తము విస్తీర్ణమున్నయెడల తిరిగి ఆ వివరములను వ్రాసి గ్రామరెవెన్యూ అధికారికి పంపును. ఒకవేళ ఒకటికన్నా ఎక్కువ గ్రామములలో కమతపు విస్తీర్ణమున్నయెడల, ఏగ్రామములో ఎక్కువ విస్తీర్ణము కలదో ఆ గ్రామ రెవెన్యూ అధికారికి ఆ వివరములన్నియు ఏకీకరణ చేయు నిమిత్తము సహాయ గణాంకాధికారిచే పంపబడును. సహాయ గణాంకాధికారి పట్టణ నివాస సాగుదారుల ఫారము హెచ్ గురించి తగు శ్రద్ధ వహించి, సాగుదారు భూములను వదలి పెట్టకుండ చూడవలెను.

20. వ్రాయవలసిన ప్రతుల సంఖ్య

20.1 ప్రతి గ్రామమునకు ఎల్-1, ఎల్-2, ఎల్-3 మరియు పట్టిక-1 లను తయారు చేయవలెను. ఫారము హెచ్ తో పాటు వాటిని తహాశీల్ కార్యాలయానికి పంపవలెను. ఇతర గ్రామములకు పంపుటకు ఎన్ని ఎల్-2 ఫారములు కావలసివస్తే అన్ని తయారు చేసుకోవలెను. ప్రతి గ్రామ ఎల్-1, ఎల్-2 లకు ఒక్క టాక్ వేసి లేక దారముతో కట్టి వేరు వేరు బండిల్స్ గా తయారు చేయవలెను. ఎంపిక చేసిన టి.ఆర్.ఏ.ఎస్. గ్రామమలకు ఫారం హెచ్ ఒక ప్రతి తయారు చేయవలెను. ఆ హెచ్ ఫారములు తహాశీల్ కార్యాలయము నుండి ముఖ్య ప్రణాళికాధికారికి పంపాలి. పట్టిక-1 ఈ దిగువ చూపిన విధముగా తయారు చేసి తహాశీల్ దారుకు అందజేయవలెను.

సాంఘిక వర్గముల వారీగా అనగా షె.కు., షె.తె., ఇతరములు, సంస్థలు మరియు అందరు (మొత్తం) లకు విడివిడిగా తయారు చేయవలెను.

21. హెచ్ షెడ్యూల్సు వ్రాయబడిన ప్రతి గ్రామము (2015-16 టి.ఆర్.ఏ.ఎస్. గ్రామములు) నకు కమతపు పరిమాణ తరగతి వారీ మరియు సాంఘిక వర్గము వారీ కమతముల సంఖ్య, వాటి విస్తీర్ణపు వివరములను టేబుల్-ఎస్.ఎస్.లో పూర్తి చేసి దానిని హెచ్ షెడ్యూల్స్ పైన ఉంచి టాగ్ తో గాని లేదా దారంతో గాని కుట్టవలెను. టేబుల్-ఎస్.ఎస్. నమూనా అనుబంధము-XI లో ఇవ్వబడినది. ఈ టేబుల్ లోని వివరములు డేటా ఎంట్రీ సిబ్బందికి చాలా ఉపయోగము. కావున సంబంధిత ప్రాథమిక సిబ్బంది ఈ టేబుల్ లోని వివరములను పూర్తి చేసి డాటా ఎంట్రీ కేంద్రమునకు పంపవలెను.

**అనుబంధము : I**

# నిర్వచనములు

1. **సాగుకమతము:-** సాగుకమతము అనగా వ్యవసాయ ఉత్పత్తి నిమిత్తం పూర్తిగాగాని, కొంతవరకుగాని ఉపయోగించబడుతూ హక్కు (న్యాయ) రీత్యా, రూపం, పరిమాణం, లేదా ఉనికితో నిమిత్తం లేకుండా ఒక వ్యక్తిగాని, అతను ఇతరులతో కలసిగాని ఒకే యూనిట్ గా సాగు చేస్తున్న యావత్తు అని అర్థం.

2. **సాంకేతిక యూనిట్:-** సాంకేతిక యూనిట్ అనగా ఒకే యాజమాన్యం క్రింద వుండి కూలీలు,యంత్రాలు, పశువుల వంటి ఉత్పత్తి సాధనాలను కలిగియున్న యూనిట్ అని అర్థం. కమతము ఒకటి లేక ప్రాదేశిక విభాగాలుగా ఉండవచ్చును. అయితే యీ విభాగాలన్నియు ఒకే సాం కేతిక యూనిట్ యొక్క భాగముల్తై యుండమలెను.

3. **వ్యవసాయోత్పత్తి:-** గణన నిమిత్తం, పండ్లు, ద్రాక్ష, విత్తనాతలు, నారు మొక్కలు (అటవీ వృక్షాలు సంబంధించినవి తప్ప) దుంపలు, కూరగాయలు, పశుగ్రాసపు పంటలు, చమరు గింజలు, కాఫీ గింజలు, టీ, కోకో, రబ్బరు, జనుము మెదల్తైనవి స్థైరుగా పెంచటానికి కృషి జరిగినప్పుడు అవి వ్యవసాయ ఉత్పత్తిలో చేరుతాయి.

4. **సాగు విస్తీర్ణము:-** సాగు విస్తీర్ణములో సాగు చేసిన మరియు సాగు చేయని విస్తీర్ణములు కూడ చేరుతాయి. కాని కమతములో కొంత భాగమ్తైన ప్రమాణ వ్యవసాయ సంవత్సరములో వ్యవసాయ ఉత్పత్తికి వినియోగించి వుండవలెను. ఉదాహరణకు ఒక సాగు కమతములో నాలుగు సర్వే నెంబరులుండి అందులో ఒక సర్వే నెంబరు వ్యవసాయేతర కార్యాల కోసం వదలినచో సాగు కమతము మొత్తము భౌగోళిక విస్తీర్ణానికి సమానం కాగలదు.

దీనిలో వ్యవసాయ క్షేత్రము యొక్క భవనాలు, సాగుదారు నివసించే గృహము సాగు విస్తీర్ణపు హద్దులలోనే యున్న వాటిచే ఆక్రమించబడిన విస్తీర్ణము కూడ అందులో చేరుతాయి. ఇవి సాగు విస్తీర్ణపు హద్దులలో కాక అబాది (నివాస) ప్రాంతంలో ఉన్న అవి సాగు విస్తీర్ణం లోనికి రావు.

ప్రభుత్వ అడవులు, ప్రభుత్వ బంజరు భూములు, గ్రామము యొక్క ఉమ్మడి మేత భూములు, అబాది (నివాస) ప్రాంతము విస్తీర్ణము మెదల్తైనవి సాగు విస్తీర్ణములోనికి రావు. ఒకవేళ ప్రభుత్వ బంజరు భూములు ఏ వ్యక్తికైన (పట్టా) కేటాయించబడినచో అప్పుడు అవి కమతములో పేర్చమలెను. ఒకవేక కమతము యొక్క మొత్మ్ము విస్తీర్ణము వ్యవసాయేతర కార్యక్రమాలకు వినియోగించిన లేక ఇతర పడవా భూమిగా యున్నచో అది సాగు విస్తీర్ణముగా గణింపబడదు. ప్రమాణ సంవత్సరములోసాగు కమతము యావత్తు విస్తీర్ణము ఆ సంవత్సరము మాత్రమే బీడుగా (ప్రస్తుత పడవా) ఉన్నట్లయితే ఈ కమతం సాగు కమతంగా భావించబడాలి. ఒక సాగు

కమతములో సాగుభూమి మరియు సాగుకు పనికిరాని భూమి ఉండవచ్చును. నాటిన విస్తీర్ణము, ప్రస్తుత పడవా రెండు కలిసి జీరో అయినచో, అట్టి కమతమును సాగు కరముగ తీసుకొనరాదు. ( అయినా కొంత భూమి వేరే భూమివర్గీకరణ్లో ఉన్ననూ) కొన్ని సందర్భములలో భూమిని ఒకే కుటుంబములోని భర్త, భార్య, మరియు మైనరు పిల్లలకు పంచబడి, అ కుటుంబ యాజమాని మాత్రమే ఆ మొత్తము భూమి సాగు చేయుచుండును. అప్పుడు దానిని ఒకే వ్యక్తి కమతముగా పరిగణించాలి. గత సంవత్సరము అనగా 2014-15 లో పడవా కాకుండా, ప్రస్తుత సంవత్సరము (2015-16) లో సాగు కమతములో కొంత భాగము ప్రస్తుత పడవా మరియు కొంత భాగము వ్యవసాయేతర పనులకు వున్నట్లయితే అట్టి కమతమును సాగు కమతముగా పరిగణించవచ్చును. రికార్డులలో జాయింట్ పట్టాగా చూపి దాని భాగస్వాములు వారి వారి భాగములను విడి విడిగా సాగుచేయిచుందురు. అటువంటి సంధర్బములలో వారికి వ్యక్తి కమరములుగా నమోదు వేయవలెను. తండ్రికి చెందిన భూమి ఇరువురు కుమారులు సమానముగ పంచుకొని ఎవరికి వారే సాగువేయుచుందురు. వారి పేర్లు రికార్డులలో నమోదు కానప్పటికి వారిరువురిని వేరు వేరు వ్యక్తి కమతములుగా పరిగణించవలెను. సాగు విస్తీర్ణము ఈ క్రింద రీతులలో ఏ విధంగానైనను వుండవచ్చును.

(ఎ) స్వంతభూమి, న్వంత సాగు

(బి) కౌలుకు తీసుకున్నది

(సి) ఇతర విధముగా సాగుచేసినది

(ఎ) **స్వంతభూమి, స్వంత సాగు** – ఒక వ్యక్తి స్వామ్యపు బదలాయింపు హక్కుతోగాని హక్కులేకుండాగాని, శాశ్వత వారస్వత యోగ్యమైన స్వాధీనపు హక్కును కలిగి యున్నట్లయితే అతడు భూమి యాజమానిగా పరిగణించబడుతాడు.

1. స్వంత భూమి లేదా యజమాని వలె స్వాధీనములో వున్న భూమిలో ఈ క్రింది భూములు చేరుతాయి. శాశ్వత వారసత్వ యోగ్యమైన స్వాధీనపు హక్కులతోను, బదలాయింపు హక్కులతోను, లేదా హక్కు లేకుండాను, కౌలు, గ్రాంటు లేదా అస్సెసుమెంటు (లావుని) క్రింద ప్రభుత్వం నుండి నేరుగా పొందిన భూములు లేక ఇతర వ్యక్తుల నుండి పొందిన భూములు.
2. శాశ్వత కౌలు క్రింద సాగు చేసిన భూములు, స్వంతసాగు అనుమాట సాగుచేసిన భూములలోగల సాగుచేయని భాగానికి కూడ వర్తిస్తుంది. ఉదా:-ఒక యజమాని 10 ఎకరముల భూమి కలిగియుండి అందులో 7 ఎకరములు స్వంతసాగు చేసి మిగతా 3 ఎకరములు ఇతరులకు కౌలుకు యిచ్చినచో అప్పుడు స్వంతభూమి స్వంతసాగు క్రింద 7 ఎకరములు మాత్రమే. అందులో కూడ 4 ఎకరములు సాగు చేసి 3 ఎకరములు బీడుగా వదిలి వేయబడవచ్చును.

స్వంతసాగు ఈ క్రింది రీతులలో ఏ విధముగానైనా ఉండవచ్చును.

i. స్వంత సాగు
ii. కుటుంబ సభ్యుల తోడ్పాటుతో సాగు
iii. కూలీల సాయంతొ సాగు

(బి) కౌలుకు తీసుకున్నది:-

కౌలుకు తీసుకున్నభూమి అనగా, యాజమాన్యపు హక్కు లేకుండా భూములను ఆధీనంలో వుంచుకొని కౌలుదారుగా సాగు చేస్తున్న భూమి. కౌలుకు తీసుకున్న భూమి ఈ క్రింద చూపిన 5 వర్గములుగా వుండవచ్చును.

1) నిర్ణీత పైకానికి కౌలు:- కౌలుదారు నిర్ణీత పైకాన్ని చెల్లించవలసినట్లు షరతు ఉన్నప్పుడు.
2) నిర్ణీత ఫలసాయానికి కౌలు:- పొలంలో పండిన ఫలసాయంలో నిర్ణీతమైన ఫలసాయాన్ని చెల్లించవలసినట్లు ఒప్పందం కుదుర్చుకొన్నప్పుడు.
3) ఫలసాయంలో వాటాకు కౌలు:- సాగుదారు, భూస్వామి పొలంలో పండిన పంటను నిర్ణీతమైన నిష్పత్తిలో పంచుకోవడానికి ఒప్పుకున్నప్పుడు.
4) ఫలభోగాధికార తాకట్టుపై కౌలు:- అనగా ఆస్తి యొక్క యజమాని హక్కు తనఖా పెట్టే వ్యక్తికి చెంది యుంటుంది. అయితే అట్టి ఆస్తి తనఖా పెట్టుకున్న వ్యక్తి స్వాధీనంలో ఉంటుంది.ఆస్తి నుండి లభించే ఆదాయము తనఖా పెట్టుకున్న వ్యక్తికే ప్రాప్తిస్తుంది. తాకట్టు పైకము మొత్తము వసూలైన వెంటనే తాకట్టు రద్దవుతుంది.
5) ఇతర షరతులు:- పైన (1) నుండి (4) లలో చూపిన షరతులలో ఒకటి కన్న ఎక్కువ కలయికతో కౌలుకు తీసుకున్నచో దీని క్రిందకు వచ్చును. ఏమైనా ఇతర షరతుల మీద కూడ సాగు చేసిన ఈ శీర్షిక క్రింద వ్రాయాలి.

(సి) ఇతర విధముగా సాగు చేసినది:-

సాగుదారునిచే ప్రభుత్వ భూములలో అనధికారముగా ఆక్రమించబడినది, బలత్కారముగా ఆక్రమించబడినది, వివాదములో ఉన్న భూమి మొదలైనవి.

5.సాగుదారు – సాగుదారు అనగా భూస్వామ్యత్వ హక్కుతో నిమిత్తం లేకుండా వాస్తవముగా సాగుచేయుచున్న మరియు వ్యవసాయ కమతము యొక్క సాగు బాధ్యత కలిగియున్న వ్యక్తి. కమతము సాగు చేయుటకు కావలసిన సాంకేతిక బాధ్యత మరియు ఆర్థిక బాధ్యత (అనగా యజమానివలె) లేక ఇతరులతో కూడి భాగము పంచుకొని ఉండవచ్చును. సాగుదారు వ్యక్తి/సమిష్టి/సంస్థ అను మూడు వర్గములుగా ఉండవచ్చును.

(ఎ) వ్యక్తి కమతము:-కమతము ఒక వ్యక్తిచే లేక ఒకే కుటుంబములోని పలు వ్యక్తులచే సాగుచేయబడినచో అది వ్యక్తి కమతమనబడును.

(బి) సమిష్టి కమతము:-ఇద్దరు లేక పలు వ్యక్తులు వేరు వేరు కుటుంబములకు చెందినవారు (సమిష్టి భాగస్తులుగా ) సాంకేతిక, ఆర్థిక పరమైన బాధ్యతలలో కమతము సాగుచేసిన యెడలఅది సమిష్టి కమతమగును.

(సి) సంస్థా కమతము:-ప్రభుత్వ క్షేత్రములు, చక్కెర పరిశ్రమ క్షేత్రములు, సహకార సంస్థ క్షేత్రములు, ధర్మకర్తలచే కూలీల ద్వారా నిర్వహించబడుతున్న దేవాలయభూములు మొదలగునవి సంస్థ కమతముల క్రిందకు వచ్చును. దేవాలయ భూములు లేక ఇతర సంస్థల భూములు ఇతర వ్యక్తులకు కౌలుకు ఇవ్వబడినచో అవి వ్యక్తి కమతములగును.

(డి) పూర్తి/వంతు కమతము:-కమతము మెత్తము విస్తీర్ణము ఒకే గ్రామములోనున్న అది పూర్తి కమతమనబడును. ఒకటి కన్న ఎక్కువ గ్రామములలో కమతపు విస్తీర్ణము విస్తరించి యున్నచో అది

వంతు కమతమనబడును. ఒక మండలము సరిహద్దులోని గ్రామములలోని విస్తీర్ణములకే వంతు కమతములు పరిమితములు.

6. మొత్తము నీటిపారుదల అయినది, కొంత భాగము నీటి పారుదల అయినది. మొత్తము నీటిపారుదలకానిది.

(ఎ) నికర సాగు విస్తీర్ణము మొత్తము (15వ గడి) మరియు నికర నీటిపారుదల విస్తీర్ణము (35వ గడి) సమానముగా వున్నచో ఆ కమతము మొత్తము నీటిపారుదల అయిన కమతముగా భావించి 'బి' బ్లాకులోని 2(viii)వ గడిలో కోడ్ 1 వేయవలెను.

(బి) నికర సాగు విస్తీర్ణము (15వ గడి) లో కొంత భాగము మాత్రమే నీటిపారుదల జరిగినచో 'బి'బ్లాకులోని 2(viii) వ గడిలో కోడ్ 2 వేయవలెను.

(సి) 15వ గడిలోని మొత్తము విస్తీర్ణము నీటిపారుదల కానిచో 'బి' బ్లాకులోని 2(viii) వ గడిలో కోడ్ 3 వేయవలెను.

(డి) కమతము యొక్క మొత్తము భౌగోళిక విస్తీర్ణము, ప్రస్తుత పడవాక్రింద 16వ గడిలో నమోదైనట్టయితే కోడ్ 4 వేయవలెను.

7. భూ వినియోగము

సాగు విస్తీర్ణము 6 ప్రధాన వర్గముల క్రింద విభజించటమైనది.

1. విత్తిన/నాటిన నికర విస్తీర్ణము
2. ప్రస్తుత పడవాలు
3. ప్రస్తుత పడవాలు కాక ఇతర పడవా భూములు
4. సాగుచేయని ఇతర భూములు
5. సాగుకు యోగ్యమైన బంజరు భూమి
6. సాగుకు అందుబాటులో లేని భూమి

7.1 విత్తిన/నాటిన నికర విస్తీర్ణముః- విత్తిన/నాటిన పైర్ల యొక్క తోటల యొక్క విస్తీర్ణము ఇందులో తెలుపవలెను. ఒక సంవత్సరములో ఒకటికి మించి ఎక్కువ సార్లు పైర్లు నాటినచో ఆ విస్తీర్ణాన్ని ఒకసారి మాత్రమే లెక్కించవలెను.

7.2 ప్రస్తుత పడవాలుః-మామూలు పైర్లు వేస్తు వుండి ఆ సంవత్సరము మాత్రమే సాగుచేయబడని భూములు ఈ శీర్షిక క్రింద వచ్చును.

7.3 ప్రస్తుత పడవాలు కాక ఇతర పడవా భూములుః-ఇదివరలో సాగుచేయబడుతూ ఇప్పుడు తాత్కాలికంగా ఏడాదికి తగ్గకుండాను ఐదేండ్లకు మించకుండాను సాగులో లేని భూములన్నీ ఇందులో చేరును.

7.4 సాగుచేయని ఇతర విస్తీర్ణము-

(ఎ) శాశ్వత పచ్చిక బీళ్ళు ఇతర మేపుడు భూములుః- శాస్వత పచ్చిక బీళ్ళు అయినప్పటికి, కాకపోయినప్పటికి మేపుడు బీళ్ళు అన్నియు ఇందులో చేరును. గ్రామానికి చెందిన ఉమ్మడి మేపుడు భూములు ఇందులో చేర్చరాదు.

(బి) వివిధ చెట్లు, తోపులు వగైరాల క్రింద వున్న భూమిః-నికరంగా సాగు అయిన విస్తీర్ణములో చేర్చబడక ఏదో ఒక వ్యవసాయ కార్యం నిమిత్తం ఉపయోగింపబడుతున్న సేద్యార్హమైన భూములన్నియు

యిందులో చేరును. సరుగుడు చెట్లు, పై కప్పుల కోసం ఉపయోగించే రెల్లు గడ్డి, వెదురు పొదలు మరియు ఇతర వంట చెరకు తోపులు మొదలైనవి వున్న భూములు ఇందులో చేరును. కమతాల వెలుపల వున్నటువంటి భూములు గణనలో చేరవు.

7.5 సాగుకు యోగ్యమైన బంజరు భూమిః-సాగుచేయబడని భూములయినను లేదా ఏ ఏడాదిలోను వరుసగా గత ఐదేండ్లలోను లేదా అంతకు ఎక్కువ కాలము నుండి ఏదో ఒక కారణము వలన సాగుచేయబడనట్టి భూములు అయినను అవి సాగుకు లభ్యమైనట్లయితే ఇందులో చేరును. అట్టి భూములు బీడు భూములు కావచ్చును. లేదా ఎట్టి ఉపయోగములోను లేని దుబ్బులు, చిట్టి అడవి భూములు కావచ్చును. కమతంలోపల వుండి సాగుకు యోగ్యమైన బంజరు భూమి మాత్రమే గణనలో చేరును.

7.6 సాగుకు అందుబాటులో లేని భూములుః-అడవులు, వ్యవసాయేతరమైన కార్యాల నిమిత్తం ఉపయోగింపబడుతున్న భూమి, చెట్లు, చేమ లేని భూములు, సాగుకు యోగ్యము కాని భూములు.

1) అడవులుః-ప్రభుత్వానికి చెందినప్పటికి లేదా ప్రయివేటు వ్యక్తులకు చెందినప్పటికి, చెట్లతో నిండి యున్నప్పటికి లేదా అడవులుగా పెంచబడుతున్నప్పటికి అడవులుగా నిర్వహించబడు భూములు ఇందులో చేరును. అడవులకు వర్తించే యేదేని శాసనం క్రింద అడవులుగా వర్గీకరింపబడిన భూములన్ని లేదా అడవులలో పైరు వేసిన ప్రాంతము, మేపుడు భూములు, అడవుల లోపల మేపుడుకు ఉపయోగపడే ప్రాంతాలు, అడవి ప్రాంతం క్రింద లెక్క కట్టవలెను. వ్యవసాయ గణన నిమిత్తం కేవలం కమతము లోపల ప్రయివేటు అడవులు మాత్రమే లెక్కలోనికి తీసుకొనవలయును.

2) వ్యవసాయేతర కార్యానికి ఉపయోగపడే ప్రాంతముః-కమతము లోపల భవనాల క్రింద వున్న భూములు, వ్యవసాయేతరమైన కార్యాలకు ఉపయోగపడే ఇతర భూములన్నియు ఇందులో చేరును.

3) చెట్లు, చేమ లేని భూములు, సాగుకు యోగ్యము కాని భూములుః- సాగు కమతాలలోని చెట్లు, చేమలేని భూములు, సాగుకు యోగ్యము కాని భూములు ఇందులో చేరుతాయి.

పైన తెల్పిన ఆరు వర్గాల క్రింద భూములన్నింటిని కలిపిన, కమతపు భౌగోళిక విస్తీర్ణము వచ్చును.

**విశేషాంశములు:**- ప్రభుత్వ అడవులు ఈ వ్యవసాయ గణన పరిధి క్రిందకి రావు. ప్రయివేటు అడవులు ఏవైనా వున్నట్లయితే వాటిని చేర్చాలి. గ్రామములోని ఉమ్మడి భూములను, ప్రభుత్వ బంజరు భూమి మొదలగునటువంటి ప్రభుత్వ భూములను మినహాయించాలి. అట్టి భూములలో సాగు ద్వారా ఆక్రమణలో కొంత భూమి ఉన్న యెడల సాగు చేయబడిన విస్తీర్ణము మాత్రమే సాగు కమతంలో చేర్చవలయును. ప్రభుత్వ బంజరు భూములు ప్రయివేటు వ్యక్తులకు కేటాయింపబడి సాగు చేయబడినచో, వాటిని గణన లోనికి తీసుకొనవలయును.

**అనుబంధము : II**

**ప్రాథమిక సిబ్బందికి సూచనలు**

1. ఈ గణనలో ప్రతి గ్రామమునకు సాగు కమతముల జాబితా తయారు చేయుటమనేది ముఖ్యమైన పని. దీనిని తయారు చేయుటలో వి.ఆర్.ఓ గ్రామ రికార్డుల (అడంగల్/పహాణి) లోని అన్ని సర్వే/సబ్ డివిజన్ నెంబర్లను చూడవలసి యున్నది. ఈ రికార్డులలో సర్వే/సబ్ డివిజన్ నెంబర్లు వరుస క్రమమున వ్రాసి యుండును. మొదటి సర్వే/సబ్ డివిజన్ నెంబర్లలోని భూమి ఎంతమంది ఆధీనములో నన్నదో చూచుకొని, ఆ కమతపుదార్లను వారికి సంబందించిన సర్వే/సబ్ డివిజన్ నెంబర్లు, విస్తీర్ణములను విడివిడిగా వ్రాయవలెను. వ్రాసేటప్పుడు ఒక కమతపుదారుకు మరి యొక కమతపుదారుకు కొంత

స్థలము వదిలి పెట్టవలెను. ఆరోహణ క్రమములో అట్లా అన్ని సర్వే/సబ్ డివిజన్ నెంబర్లను ( సాగు కమతము లోనికి వచ్చే నెంబర్లు మాత్రమే) కమతముల వారీగా వ్రాయవలెను. ఇట్లా వ్రాయుటలో ఒక కమతపుదారు పేరు మళ్ళీ రావచ్చును. (ఎందుచేతననగా అతనికి పేరు పేరు సర్వే/సబ్ డివిజన్ నెంబర్లు ఉండవచ్చును). అట్లా వచ్చినపుడు, అతని పేరు మళ్ళీ వ్రాయకుండా ఇదివరకు వ్రాసిన చోటే ఈ నెంబర్లు కూడ వ్రాయవలెను. ఈ విధముగా ఆ గ్రామములో, కమతములలోనికి వచ్చే అన్ని సర్వే/సబ్ డివిజన్ నెంబర్లను వదిలిపెట్టకుండ వ్రాయవలెను. ఈ జాబితాలను తయారుచేయుటలో సాగు కమతములను గుర్తించుటకు ఇతర రికార్డులను (10(i), ఆర్.ఓ.ఆర్. మొదలగునవి) కూడ ఉపయోగించుకొనవచ్చును.

2. గ్రామములో సాగు కమతములకు సంబందించిన సర్వే/సబ్ డివిజన్ నెంబర్లన్నింటిని నమోదు చేస్తున్నాము. సాగు కమతములలోనికి రానివి ఎల్-1, ఎల్-2ల లోనికి రావు ఒకవేళ అది టి.ఆర్.ఏ.ఎస్. గ్రామమైతే, ఆ గ్రామములోని పండిన పంటలన్నీ, ఫారము 'హెచ్' లో నమోదు చేయవలెను. సదరు గ్రామములోని పైరుల విస్తీర్ణము ఆ గ్రామ గోష్వారా 2015-16 సరిపోవలెను. అందుచేత పంటలు వదిలి పెట్టకుండ వ్రాయవలెను.
3. వంతు కమతములను ఏకీకరణ చేయకుండ వదలి పెట్టకూడదు. అవతలి గ్రామపు వివరములు రాక పోయినట్లయితే అవి తెప్పించుకొని నివాస గ్రామములోని వివరములకు కలపవలెను.
4. కమతముల ద్వారా ఎల్ 1 మరియు ఎల్2 వచ్చిన విస్తీర్ణములు, వాటిలోనికి రాని ఇతర విస్తీర్ణములు కలుపుకొని గ్రామ భౌగోళికవిస్తీర్ణమునకు సరిపోవలెను. అట్లు సరిపోకపోయినచో మరల ఒకసారి సరిచూసుకొనవలెను.
5. ఎల్2 ఫారములను ఏకీకరణ కొరకు సంబందిత గ్రామ రెవెన్యూ అధికారికి పంపవలెను. ఒకవేళ కమతపుదారు టి.ఆర్.ఏ.ఎస్. గ్రామ నివాసి అయినచో కమతము యొక్క అదనపు వివరములు గులాబి రంగు ఫారము 'హెచ్'లో వ్రాసి ఏకీకరణకు పంపవలెను.
6. అనుబంధము – VII లో ఇచ్చిన చెక్ పాయింట్లను చూడవలెను.

పర్యవేక్షణ అధికారులకు సూచనలు

పర్యవేక్షణ చేయునపుడు ఈ క్రింది విషయముల గురించి తెలుసుకొని తగిన సూచనలు ప్రాథమిక సిబ్బందికీయవలెను.

1. సాగుకమతములో భాగములైన అన్ని సర్వే/సబ్ డివిజన్ నెంబర్లు ఆ కమతములోనికి వచ్చినవా లేదా అని అక్కడక్కడా కొన్ని కమతములను తనిఖీ చేయవలెను.
2. సాగు కమతములకున్న సర్వే/సబ్ డివిజన్ నెంబర్లలోని విస్తీర్ణము అడంగల్/పహాణీ నుంచి సరిగా కాపీ చేసినారా లెదా
3. ఈ పరిగణనను గ్రామ రెవిన్యూ అధికారి సరిగా చేసినారా లేదా ఆ గ్రామ రెవెన్యూ రికార్డులలో మర్పులు చేర్పులు (మ్యుటేషనులు) చేసినారా లేదా
4. వంతు కమతములను పూర్తి కమతములుగా ఏకీకరణ చేసినారా! లేదా!
5. ఎల్-1, ఎల్-2 ప్రకారము వచ్చిన విస్తీర్ణము, వాటిలో రాని విస్తీర్ణము కలుపుకొని, గ్రామ భౌగోళిక విస్తీర్ణమునకు ఎల్-3 లో సరిపోతున్నదా లేదా
6. సంస్థా కమతములు తీసుకున్నారా లేదా

7. భూ వినియోగము, వనరులవారి విస్తీర్ణము, పైరుల విస్తీర్ణము మొదలైనవి సరిగా తీసుకున్నారా లేదా ఈ వివరములు వంతు కమతములకు సరిగా కలిపినారా లేదా
8. ఈ సాగు కమతముల ద్వారా వచ్చే పైరుల విస్తీర్ణము గ్రామ గోష్వారా 2015-16 ద్వారా వచ్చే పంటల విస్తీర్ణమునకు సాధారణముగా సరిపోవాలి. కొన్ని ముఖ్యమైన పైరులకు (నీటిపారుదల అయిన వాటికి, కాని వాటికి కూడా) ఇది తనిఖీ చేయవలెను. పంటల క్రింద నికర విస్తీర్ణము, మొత్తము పంటల విస్తీర్ణముకన్న తక్కువైనా వుండాలి లేక సమానముగానైనా వుండాలి. అట్లాగే నికర పారుదల అయిన విస్తీర్ణము మొత్తము పంటల విస్తీర్ణముకన్న తక్కువైనా వుండాలి లేక సమానముగానైనా వుండాలి.
9. సూచించిన చెక్ పాయింట్లు దృష్టిలో వుంచుకొని తనిఖీ చేసినచో ప్రాథమిక సిబ్బంది చేసే తప్పులను సరిదిద్దవచ్చును.
10. సాధ్యమైనంతవరకు అన్ని గ్రామములలో రెవిన్యూ ఇన్ స్పెక్టర్లు ప్రాథమిక సిబ్బంది యొక్క పరిగణనను చెక్ చేయవలెను.
11. గత 2005-06 గణన పరిమాణ తరగతుల వారి కమతముల సంఖ్య వాటి విస్తీర్ణపు వివరములను దృష్టిలో నుంచుకొని ప్రస్తుత గణనకు తయారు చేసిన గ్రామ వారీ, సాంఘీక వర్గము వారీగా తయారు చేసిన పట్టిక (టేబుల్-1) లను చెక్ చేయవలెను.

**అనుబంధము V II**

## ఫారములకు చెక్ పాయింట్లు

**1. ఫారము ఎల్-1**

1. 9వ గడి = 7వ గడి + 8వ గడి

**2. ఫారము ఎల్-3**

| | | |
|---|---|---|
| అంశము 1. బ్లాకు-బి లోని క్రమ సంఖ్య 1 | = | ఫారము ఎల్1 ప్రకారము కాలము 7(మొత్తం) |
| అంశము 2. బ్లాకు-బి లోని క్రమ సంఖ్య 2 | = | ఫారము ఎల్2 ప్రకారము కాలము 7(మొత్తం) |
| అంశము 3. బ్లాకు-బి లోని క్రమ సంఖ్య 3 | = | సాగు కమతములో చేరని భూవిస్తీర్ణము |
| ఫారము ఎల్-3 ప్రకారం మొత్తం భౌగోళిక విస్తీర్ణము ( బ్లాకు-బి లోని క్రమ సంఖ్య 4) | = | ఫారము ఎల్-3లోని బ్లాకు 'బి' క్రమ సంఖ్య 1+2+3 |

2. కమతపు ఫారము - హెచ్

బ్లాకు-ఎ2 కాలమ్ 2()మొత్తం సాగు విస్తీర్ణం = ఆ గ్రామములో సాగు విస్తీర్ణము+గ్రామము వెలుపల సాగు విస్తీర్ణము షెడ్యూ ఎల్-1 కాలమ్9

బ్లాకు – బిః

| | | |
|---|---|---|
| బ్లాకు-బిలోని కాలమ్3+4 | = | హెచ్' షెడ్యూలులోని బ్లాకు ఎ-2లోని కాలమ్2() |
| బ్లాకు-బిలోని కాలమ్ 5 | = | బ్లాకు ఎ-2లోని కాలమ్ 2() |

బ్లాకు-సి

(i) మొత్తము కౌలుకు తీసుకున్న విస్తీర్ణము (కాలమ్12) = కాలము 7+8+9+10+11

= మొత్తం సాగు విస్తీర్ణము (కాలమ్ 14)

(ii) మొత్తము విస్తీర్ణము(కాలమ్ 14) = కాలమ్ 6+12+13

బ్లాకు-డి

(i) నికర సాగు విస్తీర్ణము (కాలమ్ 17) = కాలము 15+16

= మొత్తం సాగు విస్తీర్ణము (కాలమ్ 14)

(ii) సాగు చేయని విస్తీర్ణము (కాలమ్ 21) = కాలము 18+19+20

= మొత్తం సాగు విస్తీర్ణము (కాలమ్ 14)

(iii) సాగుకు అందుబాటులో లేని విస్తీర్ణము (కాలమ్22) = కాలమ్ 14

(iv) కాలమ్ 21+22 = మొత్తం సాగు విస్తీర్ణము (కాలమ్ 14)

(v) మొత్తము భౌగోళిక విస్తీర్ణము (కాలమ్ 23) = కాలమ్ 17+21+22 = (కాలమ్ 14)

బ్లాకు-ఎఫ్

(i) వనరుల ద్వారా నీటి పారుదల అయిన నికర విస్తీర్ణము (కాలమ్ 35)= కాలమ్ 30+31+32+33+34

=నికర సాగు విస్తీర్ణము (కాలము 15)

బ్లాకు-జి

i) మొత్తము నీటి పారుదల విస్తీర్ణము (కాలమ్ 51)=పైరు వారిగా మొత్తం నీటిపారుదల అయిన విస్తీర్ణము

లేక

= కాలము 35

ii) మొత్తము నీటిపారుదల కాని విస్తీర్ణము (కాలమ్ 52 =పైరు వారిగా మొత్తం నీటిపారుదల కాని విస్తీర్ణము

లేక

= కాలము 15 - 35

ii) మొత్తము పంటల వారి విస్తీర్ణము (కాలమ్ 53) = కాలమ్ 51+52

గమనిక

ఎ. ఒక సీజన్ / సబ్ సీజన్ లోనైనా ఒక పంట క్రింద నాటిన విస్తీర్ణము, నికర విస్తీర్ణమునకు మించరాదు.

బి. నికర విస్తీర్ణము సున్న కంటే ఎక్కువగా ఉన్నపుడు మొత్తం పంటల విస్తీర్ణము, నికర పంటల విస్తీర్ణమునకు ఎక్కువగా కాని సమానముగా కాని ఉండవలెను.

సి. మొత్తం పంటల విస్తీర్ణము సున్న కంటే ఎక్కువగా ఉంటే, నికర విస్తీర్ణము సున్నకంటే ఎక్కువగా ఉండవలెను.

డి. నికర పంటల విస్తీర్ణము సున్న కంటే ఎక్కువగా ఉంటే, మొత్తం పంటల విస్తీర్ణము సున్నకంటే ఎక్కువగా ఉండవలెను.

ఇ. వివిధ పంటల క్రింద పంట విత్తినపుడు వాడబడిన విత్తనముల నిష్పత్తి ప్రకారము మిశ్రమ పంటల విస్తీర్ణము నిర్ణయించాలి.

4. టేబుల్ - 1

i. కాలము 6 = కాలములు 3+4+5

ii. కాలము 10 = కాలములు 7+8+9

iii. క్రమసంఖ్య 11 లోని 'పు' కమతములు = క్రమసంఖ్య 1 నుండి 10 వరకు గల 'పు' కమతముల

మొత్తము

iv. క్రమసంఖ్య 11 లోని 'స్త్రీ' కమతములు = క్రమసంఖ్య 1 నుండి 10 వరకు గల 'స్త్రీ' కమతముల మొత్తము

v. క్రమసంఖ్య 11 లోని 'మొత్తం' కమతములు = క్రమసంఖ్య 1 నుండి 10 వరకు గల 'మొత్తం' కమతముల మొత్తము

vi. వరుస నెంబర్లు 1 నుండి 10 వరకు మరియు 'ఎ', 'బి', 'సి', 'డి'ల యందు వచ్చిన కమతముల విస్తీర్ణపు మొత్తము (కాలమ్ 10) లను కమతము సంఖ్యల మొత్తము (కాలము 6)చే భాగించగా వచ్చిన భాగఫలము అనగా కమతపు సగటు విస్తీర్ణము పరిమాణ తరగతి పరిధుల మధ్య ఉండవలెను.

గమనికః

1. పై టేబుల్-1, iii నుండి v వరకు గల చెక్ పాయింట్లు వ్యక్తి, సమిష్టి, సంస్థ మరియు మొత్తములకు 'కమతముల సంఖ్య' మరియు విస్తీర్ణములకు వేర్వేరుగా తనిఖీ చేయవలెను.
2. పై చెక్ పాయింట్లు షె.కు, షె.తె., ఇతరులు, సంస్థ మరియు మొత్తములకు తయారు చేసిన టేబుల్-1లకు కూడా వేరు వేరుగా తనిఖీ చేసి సరిచూడవలెను.

అనుబంధము

పంటలు మరియు వాటి కోడ్ ల పట్టిక

| వరుస నెం (1) | పంట పేరు (2) | | కోడ్ నెంబరు (3) |
|---|---|---|---|
| 1. | వరి | .......... | 0101 |
| 2. | జొన్నలు | .......... | 0102 |
| 3. | సజ్జలు | .......... | 0103 |
| 4. | మొక్కజొన్న | .......... | 0104 |
| 5. | రాగి | .......... | 0105 |
| 6. | గోధుమ | .......... | 0106 |
| 7. | బార్లీ | .......... | 0107 |
| 8. | చిరుధాన్యములు (కొర్ర, వరగు వగైరా) | .......... | 0108 |
| 9. | ఇతర ధాన్యములు | .......... | 0188 |
| 10. | మొత్తము ధాన్యములు (వరుస 1 నెం. నుంచి 8 వరకు) | .......... | 0199 |
| 11. | శనగ | .......... | 0201 |
| 12. | కంది | .......... | 0202 |
| 13. | మినుము | .......... | 0203 |
| 14. | పెసర | .......... | 0204 |
| 15. | మసూర్ (ఎర్ర కందిపప్పు) | .......... | 0205 |

| | | | |
|---|---|---|---|
| 16. | ఉలవ | .......... | 0206 |
| 17. | బీన్స్ | .......... | 0207 |
| 18. | బఠాణి | .......... | 0208 |
| 19. | ఇతర పప్పు ధాన్యములు | .......... | 0288 |
| 20. | మొత్తం పప్పు ధాన్యములు ( వరుస నెం.10 నుండి 18 వరకు) | .......... | 0299 |
| 21. | మొత్తం ఆహార ధాన్యములు ( వరుస నెం.9 మరియు 19 ) | .......... | 0399 |
| 22. | చెరకు | .......... | 0401 |
| 23. | తాటి | .......... | 0402 |
| 24. | ఇతర చెరకు పంటలు | .......... | 0488 |
| 25. | మొత్తము చెరకు పంటలు(( వరుస నెం.21 నుండి 23 వరకు) | .......... | 0499 |
| 26. | మిరియాలు | .......... | 0501 |
| 27. | మిరప | .......... | 0502 |
| 28. | అల్లం | .......... | 0503 |
| 29. | పసుపు | .......... | 0504 |
| 30. | పోక (వక్కలు) | .......... | 0507 |
| 31. | వెల్లుల్లి | .......... | 0508 |
| 32. | ధనియాలు | .......... | 0509 |
| 33. | చింతపండు | .......... | 0510 |
| 34. | క్యుమిన్ (జీలకర్ర) | .......... | 0511 |
| 35. | ఫెన్నెల్ (సోంపు విత్తనము) | .......... | 0512 |
| 36. | జాజికాయ | .......... | 0513 |
| 37. | మొంతులు | .......... | 0514 |
| 38. | లవగాలు | .......... | 0515 |
| 39. | దాల్చిన చెక్క | .......... | 0516 |
| 40. | కోకో | .......... | 0517 |
| 41. | బీటల్ విన్ (తమలపాకులు) | .......... | 0519 |
| 42. | ఇతర మసాలా మరియు సుగంధ ద్రవ్యములు | .......... | 0588 |
| 43. | మొత్తము మసాలా మరియు సుగంధ ద్రవ్యములు (వరుస నెం. 25 నుండి 41 వరకు) | .......... | 0599 |
| 44. | మామిడి | .......... | 0601 |
| 45. | కమలాలు మరియు నారింజ | .......... | 0602 |
| 46. | బత్తాయి | .......... | 0603 |
| 47. | నిమ్మ | .......... | 0604 |

| | | | |
|---|---|---|---|
| 48. | ఇతర నిమ్మజాతి పండ్లు | .......... | 0605 |
| 49. | అరటి | .......... | 0606 |
| 50. | తెల్ల ద్రాక్ష | .......... | 0607 |
| 51. | ద్రాక్ష నలుపు | .......... | 0608 |
| 52. | ఆపిల్ | .......... | 0609 |
| 53. | రేగుపండ్లు | .......... | 0612 |
| 54. | సపోట | .......... | 0614 |
| 55. | బొప్పాయి | .......... | 0615 |
| 56. | జామ | .......... | 0616 |
| 57. | బాదం | .......... | 0617 |
| 58. | జీడి మామిడి లేక ముంతమామిడి | .......... | 0619 |
| 59. | పనస | .......... | 0621 |
| 60. | అనాస (పైన్ ఆపిల్) | .......... | 0623 |
| 61. | పుచ్చ (వాటర్ మిలన్) | .......... | 0624 |
| 62. | కర్బూజ (మిలన్) | .......... | 0625 |
| 63. | ఉసిరి | .......... | 0630 |
| 64. | దానిమ్మ | .......... | 0631 |
| 65. | సీతాఫలం | .......... | 0632 |
| 66. | ఇతర పండ్లు | .......... | 0688 |
| 67. | మొత్తము పండ్లు (వరుస నెం. 43 నుండి 65 వరకు) | .......... | 0699 |
| 68. | బంగాళా దుంపలు | .......... | 0701 |
| 69. | కర్ర పెండలము | .......... | 0702 |
| 70. | చిలగడ్డుంపలు/గెనుసుగడ్డలు | .......... | 0703 |
| 71. | పెండలపు గడ్డ | .......... | 0704 |
| 72. | కంద | .......... | 0705 |
| 73. | చేమదుంప | .......... | 0706 |
| 74. | ఇతర దుంప పంటలు | .......... | 0707 |
| 75. | ఉల్లి | .......... | 0708 |
| 76. | క్యారెట్ | .......... | 0709 |
| 77. | ముల్లంగి | .......... | 0710 |
| 78. | బీట్ రూట్ | .......... | 0711 |
| 79. | టమాటో | .......... | 0713 |
| 80. | బచ్చలికూర (పాలకూర) | .......... | 0714 |

| | | | |
|---|---|---|---|
| 81. | క్యాబేజి | .......... | 0716 |
| 82. | ఇతర ఆకుకూరలు | .......... | 0717 |
| 83. | వంకాయ | .......... | 0718 |
| 84. | పచ్చి బఠానీలు | .......... | 0719 |
| 85. | బెండ | .......... | 0720 |
| 86. | కాలీఫ్లవర్ | .......... | 0721 |
| 87. | దోసకాయ | .......... | 0722 |
| 88. | ఆనప (సోర) | .......... | 0723 |
| 89. | గుమ్మడికాయ | .......... | 0724 |
| 90. | కాకర | .......... | 0725 |
| 91. | ఇతర తీగ జాతి కూరలు | .......... | 0726 |
| 92. | చిక్కుడు | .......... | 0728 |
| 93. | మునగకాయ | .......... | 0729 |
| 94. | పచ్చి మిరపకాయలు | .......... | 0730 |
| 95. | ఇతర కూరగాయలు | .......... | 0788 |
| 96. | మొత్తం కూరగాయలు (వరుస నెం.67 నుండి 93 వరకు) | .......... | 0799 |
| 97. | ఇతర ఆహార పంటలు | .......... | 0801 |
| 98. | మొత్తము ఇతర ఆహార పంటలు (వరుస నెం.95) | .......... | 0899 |
| 99. | మొత్తము ఆహార పంటలు ( 20+24+42+66+94+96) | .......... | 0999 |
| 100. | వేరుశనగ | .......... | 1001 |
| 101. | ఆముదాలు | .......... | 1002 |
| 102. | నువ్వులు | .......... | 1003 |
| 103. | ఆవాలు | .......... | 1004 |
| 104. | అవిశ (లిన్) | .......... | 1005 |
| 105. | కొబ్బరి | .......... | 1006 |
| 106. | ప్రొద్దుతిరుగుడు | .......... | 1007 |
| 107. | కుసుములు | .......... | 1008 |
| 108. | సోయా చిక్కుడు | .......... | 1009 |
| 109. | నైగర్ సీడ్ (ఒరిసలు) | .......... | 1010 |
| 110. | ఫామ్ ఆయిల్ | .......... | 1011 |
| 111. | ఇతర నూనె గింజలు | .......... | 1088 |
| 112. | మొత్తము నూనె గింజలు | .......... | 1099 |
| 113. | ప్రత్తి | .......... | 1101 |

| | | | |
|---|---|---|---|
| 114. | జనుము (నారకొరకు) | .......... | 1102 |
| 115. | గోగు (నారకొరకు) | .......... | 1103 |
| 116. | సన్ హంప్ | .......... | 1104 |
| 117. | ఇతర నారలు | .......... | 1188 |
| 118. | మొత్తము నారలు (వరుస నెం.111 నుండి 115 వరకు) | .......... | 1199 |
| 119. | నీలిరంగు | .......... | 1201 |
| 120. | ఇతర అద్దకపు రంగులు మరియు తోళ్ళు పదునుచేయు పంటలు | .......... | 1288 |
| 121. | ఇతర అద్దకపు రంగులు మరియు తోళ్ళు పదును చేయనివి పంటలు (వరుస నెం.117 మరియు 118) | .......... | 1299 |
| 122. | పొగాకు | .......... | 1302 |
| 123. | ఇతర మందులు వరియు మత్తు పదార్ధాలు | .......... | 1388 |
| 124. | మొత్తము మందులు మరియు మత్తు పదార్ధాలు (వరుస నెం.120 మరియు 121) | .......... | 1399 |
| 125. | జోవార్ (మేతజొన్న) | .......... | 1401 |
| 126. | ఓట్లు | .......... | 1402 |
| 127. | పచ్చిరొట్ట పైర్లు | .......... | 1403 |
| 128. | ఇతర మేత పైర్లు | .......... | 1488 |
| 129. | మొత్తము మేత రొట్ట ఎరువుల పైర్లు (వరుస నెం.123 నుండి 126 వరకు) | .......... | 1499 |
| 130. | కాఫీ | .......... | 1502 |
| 131. | రబ్బరు | .......... | 1503 |
| 132. | ఇతర ప్లాంటేషన్ పంటలు | .......... | 1588 |
| 133. | మొత్తము ప్లాంటేషన్ పంటలు (వరుస నెం.128 నుండి 130 వరకు) | .......... | 1599 |
| 134. | అర్కిడ్స్ | .......... | 1601 |
| 135. | గులాబీలు | .......... | 1602 |
| 136. | గ్లాడియోలస్ | .......... | 1603 |
| 137. | కార్నేషన్ | .......... | 1604 |
| 138. | బంతిపువ్వు | .......... | 1605 |
| 139. | జాస్మిన్ | .......... | 1606 |
| 140. | క్రిశాంథిమమ్ | .......... | 1607 |
| 141. | ఇతర పుష్పములు | .......... | 1688 |
| 142. | మొత్తము పుష్పములు (వరుస నెం.132 నుండి 139 వరకు) | .......... | 1699 |
| 143. | అశ్వగంధ | .......... | 1701 |

| | | | |
|---|---|---|---|
| 144. | ఇసబ్గోల్ | .......... | 1702 |
| 145. | సేనా | .......... | 1703 |
| 146. | మూస్లి | .......... | 1704 |
| 147. | ఇతర ఔషధ మొక్కలు | .......... | 1705 |
| 148. | గోరింట | .......... | 1706 |
| 149. | కలబంద | .......... | 1707 |
| 150. | నిమ్మగడ్డి | .......... | 1711 |
| 151. | పుదీనా | .......... | 1712 |
| 152. | శొంటి | .......... | 1713 |
| 153. | యూకలిప్టస్ | .......... | 1714 |
| 154. | ఇతర సుగంధ మొక్కలు | .......... | 1715 |
| 155. | మొత్తము ఔషధ మరియు సుగంధ మొక్కలు (వరుస నెం.141 నుండి 152 వరకు) | .......... | 1799 |
| 156. | వెదురు | .......... | 1802 |
| 157. | మల్బరీ | .......... | 1803 |
| 158. | టేకు | .......... | 1805 |
| 159. | మొత్తము ఇతర ఆహారేతర పంటలు(వరుస నెం.155మరియు 156) | .......... | 1899 |
| 160. | మొత్తము ఆహారేతర పంటలు (110+116+119+122+127+131+140+153+157) | .......... | 1999 |
| 161. | మొత్తము పంటలు | .......... | 9999 |

*ముఖ్య గమనిక

దయచేసి పంటపేరు వాయండి

గుంటల నుండి సెంట్ల లోనికి మార్చు పట్టిక

| గుంటలు | | సెంట్లు (రౌండప్) | గుంటలు | | సెంట్లు (రౌండప్) |
|---|---|---|---|---|---|
| ¼ | ......... | 1 | 20 | ......... | 50 |
| ½ | ......... | 1 | 21 | ......... | 53 |
| ¾ | ......... | 2 | 22 | ......... | 55 |
| 1 | ......... | 3 | 23 | ......... | 58 |
| 2 | ......... | 5 | 24 | ......... | 60 |
| 3 | ......... | 8 | 25 | ......... | 63 |
| 4 | ......... | 10 | 26 | ......... | 65 |
| 5 | ......... | 13 | 27 | ......... | 68 |
| 6 | ......... | 15 | 28 | ......... | 70 |
| 7 | ......... | 18 | 29 | ......... | 73 |
| 8 | ......... | 20 | 30 | ......... | 75 |
| 9 | ......... | 23 | 31 | ......... | 78 |
| 10 | ......... | 25 | 32 | ......... | 80 |
| 11 | ......... | 28 | 33 | ......... | 83 |
| 12 | ......... | 30 | 34 | ......... | 85 |
| 13 | ......... | 33 | 35 | ......... | 88 |
| 14 | ......... | 35 | 36 | ......... | 90 |
| 15 | ......... | 38 | 37 | ......... | 93 |
| 16 | ......... | 40 | 38 | ......... | 95 |
| 17 | ......... | 43 | 39 | ......... | 98 |
| 18 | ......... | 45 | 40 | ......... | 100 |
| 19 | ......... | 48 | | | |

**అనుబంధము – III**

# వ్యవసాయ గణన 2010-11

## ఫారము ఎల్ – 1

## గ్రామ నివాస సాగుదారుల జాబితా మరియు సాగు విస్తీర్ణము

1. రాష్ట్రము ; ఆంధ్రప్రదేశ్ | 0 | 1 |
2. జిల్లా పేరు/కోడ్ | | |
3. మండలము పేరు/కోడ్ | | |
4. బ్లాకు | 0 | [illegible] |
5. గ్రామము పేరు/కోడ్ | | | | | | | | |
6. రెవెన్యూ ఇన్ స్పెక్టర్/గిర్దావరి సర్కిలు | 0 | 0 |
7. గ్రామ రెవెన్యూ అధికారి సర్కిలు | 0 | 0 |
8. గ్రామ రెవెన్యూ అధికారి పేరు
9. విస్తీర్ణ ప్రమాణము ఎకరాలు-సెంట్లు
10 విస్తీర్ణ ప్రమాణము 1 ఎకరం - 0.405 హెక్టార్లలో హెక్టారు (3 దశాంశ స్థానాల వరకు)

| క్రమ సంఖ్య | సాగుదారు పూర్తి పేరు తండ్రి/ భర్త పేరుతో సహా | కమతపు తరగతి | షె.కు.-1 షె.తె.-2 ఇతరులు-3 సంస్థ - 9 | లింగ భేదము | గ్రామములో ఉన్న భూమి | | అదే మండలము లోని ఇతర గ్రామములో ఉన్న భూమి విస్తీర్ణము (ఎ.సెం.) | మొత్తము భూమి విస్తీర్ణము (ఎ.సెం.) (7+8) | కమతపు పరిమాణ తరగతి (కోడ్) 1-10 | రిమార్కులు * |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | వ్యక్తిగత-1 సమిష్టి-2 సంస్థ-9 | | పు-1 స్త్రీ-2 సంస్థ - 9 | సర్వే/సబ్ డివిజన్ నెంబరు | విస్తీర్ణము (ఎ.సెం.) | | | | |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 |
| | | | | | | | | | | |
| | | | | | | | | | | |
| | | | | | | | | | | |
| | | | | | | | | | | |
| | | | | | | | | | | |
| | | | | | | | | | | |
| | | | | | | | | | | |
| | | | | | | | | | | |
| | | | | | | | | | | |
| | | | | | | | | | | |

* ఈ క్రింద నుదహరించిన అంశములను రిమార్కుల కాలములో నమోదు చేయండి.

(ఎ). సాగుదారు అదే మండలము లోని ఇతర గ్రామములలో ఉన్న భూమి విస్తీర్ణ వివరముల యొక్క గ్రామముల పేర్లు మరియు కోడ్ నెంబరును వ్రాయవలెను.

(బి). డీమ్ డ్ వ్యవసాయ దారులను (గ్రామ నివాససాగుదారులుగా పరిగణింపబడినట్టివారు అనగా ఇతర మండలము/జిల్లా లలో నివశించుచూ ఈ గ్రామములో సాగు చేయు వారు) “డి” గుర్తుతో రిమార్కుల కాలములో చూపవలెను. ఆ విధముగా చూపుట వలన వారిని వేరే సాగుదారునిగా గుర్తించే వీలు కలుగుతుంది.

(సి). వ్యవసాయ స్థితి- ఆ సాగుదారు ప్రస్తుత సంవత్సరములో సాగుదారో కాదో అని తెలుసు కొనుటకుతన భూమిని పూర్తిగా లేక కొంత భాగమైనా ప్రస్తుత సంవత్సరము అనగా 2010-11లో కాని గత సంవత్సరము అనగా 2009-10 లో కాని ఏదయినా వ్యవసాయ కార్యకలాపము చేయుట జరిగినదా లేదా అని గుర్తించి సాగుచేసిన వారినిప్రస్తుత గణన లోనికి తీసుకొనవలయును.

**సంగ్రహ పట్టిక (యల్ – 1 ఆధారంగా)**

| సామాజిక వర్గము | కమతముల సంఖ్య | సాగు విస్తీర్ణము (ఎకరములు - సెంట్లు |
|---|---|---|
| 1 | 2 | 3 |
| షెడ్యూలు కులములు | | |
| షెడ్యూలు తెగలు | | |
| ఇతరులు | | |
| సంస్థాగల | | |
| మొత్తము | | |

గమనికః- ఈ ఫారము నందు ఇవ్వబడిన డేటాను సరిచూచుకొనుటకు యల్-1 ఫారము చివరిలో ఈ సంగ్రహ పట్టిక తప్పని సరిగా నమోదు చేయవలెను.

అనుబంధము – III

# వ్యవసాయ గణన 2010-11

## ఫారము ఎల్ – 1

## గ్రామ సాగు చేయు నివాసేతర సాగుదారుల జాబితా మరియు సాగు విస్తీర్ణము

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 1. | రాష్ట్రము | ; ఆంధ్రప్రదేశ్ | 0 1 | 6. | రెవెన్యూ ఇన్ స్పెక్టర్/గిర్దావరి సర్కిలు | 0 0 |
| 2. | జిల్లా పేరు/కోడ్ | | | 7. | గ్రామ రెవెన్యూ అధికారి సర్కిలు | 0 0 |
| 3. | మండలము పేరు/కోడ్ | | | 8. | గ్రామ రెవెన్యూ అధికారి పేరు | |
| 4. | బ్లాకు | | 0 [illegible] | 9. | విస్తీర్ణ ప్రమాణము | ఎకరాలు-సెంట్లు |
| 5. | గ్రామము పేరు/కోడ్ | | | 10. | విస్తీర్ణ ప్రమాణము హెక్టార్లలో | 1 ఎకరం - 0.405 హెక్టారు |
| | | | | | (3 దశాంశ స్థానాల వరకు) | |
| బి. | సాగుదారు నివసించుచున్న గ్రామ వివరములు | | | | | |
| 11 | నివాస గ్రామము పేరు/కోడ్ | | | 12. | రెవెన్యూ ఇన్ స్పెక్టర్/గిర్దావరి సర్కిలు | 0 0 |
| | | | | 13. | గ్రామ పరిపాలనాధికారి సర్కిలు | 0 0 |

| క్రమ సంఖ్య | సాగుదారు పూర్తి పేరు తండ్రి/ భర్త పేరుతో సహా | కమతపు తరగతి<br>వ్యక్తిగత-1 సమిష్టి-2 సంస్థ-9 | షె.కు.-1 షె.తె.-2 ఇతరులు-3 సంస్థ - 9 | లింగ భేదము<br>పు-1 స్త్రీ-2 సంస్థ - 9 | గ్రామములో ఉన్న భూమి<br>సర్వే/సబ్ డివిజన్ నెంబరు | విస్తీర్ణము (ఎ.సెం.) | రిమార్కులు * |
|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 |
| | | | | | | | |
| | | | | | | | |
| | | | | | | | |
| | | | | | | | |
| | | | | | | | |